




# మనం

చిత్తూరు | తిరుపతి | శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

4 పేజీలు

సోమవారం 23, సెప్టెంబరు 2024


# నేడు శ్రీవారి ఆలయంలో శాంతి హెూమం

**శ్రీవారి లడ్డూ ప్రసాదాల నాణ్యతపై భక్తుల సంతృప్తి**

**టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామల రావు**



తిరుమల,సెప్టెంబరు 22,మనం న్యూస్: ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల శ్రేయస్సుతో పాటు లడ్డూ ప్రసాదాల పవిత్రత, దైవత్వాన్ని పునరుద్ధరింప చేసేందుకు తిరుమల శ్రీవారి ఆలయంలో సెప్టెంబర్ 23న శాంతి హెూమం నిర్వహించనున్నట్లు టిటిడి ఈవో జె.శ్యామలరావు చెప్పారు. తిరుపతిలోని శ్రీ పద్మావతి విశ్రాంతి భవనంలో టీటీడీ ఈవో, అదనపు సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా శ్రీవారి నైవేద్యంలో వాడే నెయ్యిలో కల్తీ ఉందని గుర్తించాము. సర్వపాప పరిహారార్థం, భక్తుల శ్రేయస్సును ఆకాంక్షిస్తూ సోమవారం ఉదయం 6 నుంచి 10 గంటల వరకు తిరుమలలోని బంగారు భావివద్ద ఉన్న యాగశాలలో శాంతి హెూమం నిర్వహించాలని టీటీడీ నిర్ణయించినట్లు తెలిపారు. ఇదివరకే ఆగస్టు 15 నుండి 17వ తేదీ వరకు టీటీడీ మూడు రోజులపాటు పవిత్రోత్సవాలను ఆగమమోక్తంగా నిర్వహించిందని, అయితే శ్రీవారి నైవేద్యంలో కల్తీ పదార్థాలు ఉన్నది గుర్తించినందున, అందుకు పరిహారణగా శాంతి హెూమం నిర్వహించాలని ఆగమ సలహా మండలి నిర్ణయించినట్లు చెప్పారు. లడ్డూల రుచిని మెరుగుపరిచేందుకు టీటీడీ చేపట్టిన చర్యలను వివరిస్తూ, టీటీడీ ప్రస్తుతం ఆవు నెయ్యి కొనుగోలు విధానాన్ని పూర్తిగా మార్చివేసిందని, స్వచ్ఛమైన ఆవు నేయ్యి ఎంతో పారదర్శకంగా కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. ఈ సంస్కరణలతో ఇప్పుడు లడ్డూ ప్రసాదం రుచి అనేక రెట్లు మెరుగుపడిందని, భక్తులు కూడా ఎనలేని సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని ఈవో వివరించారు. ఈ సమావేశంలో జేఈవో వీరబ్రహ్మం, ఆగమ సలహాదారులు శ్రీ మోహన రంగాచార్యులు, శ్రీరామకృష్ణ దీక్షితులు తదితరులు పాల్గొన్నారు.



## రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం

**రహదారి భద్రత -జీవితానికి రక్ష**

**వాహనచోదకులారా!! జర జాగ్రత్త!!! అతివేగం.. అర్థయువు.**

వేగం కన్నా..ప్రాణం మిన్న. వేగ పరిమితుల పట్ల జాగ్రత్త వహించి, క్షేమంగా గమ్యాన్ని చేరాలి. పరధ్యానంలో వాహనాలు నడుప రాదు.. సీటు బెల్టులు ధరించాలి.మొబైల్ ఫోన్ వాడుతూ వాహనం నడపరాదు.ఆయువు తీస్తున్న అజాగ్రత్త!! మద్యం సేవించి వాహనం నడపకూడదు.రహదారి భద్రత సూత్రాలు, ట్రాఫిక్ నియమాలపై ప్రజలు అవగాహన కలిగి, గౌరవించి క్రమశిక్షణతో పాటించాలి.జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్., గారి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహమూర్తి గారు చర్యలు చేపట్టారు.తిరుపతి...శ్రీకాళహస్తి...ఇటీవలి కాలంలో రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్న విషయం తెలిసిందే. ప్రమాదాల నివారణకు పోలీసులు, ప్రభుత్వాలు ఎన్నో రకాల భద్రతా చర్యలను చేపడుతూ, అమలు చేస్తున్నప్పటికీ.. ప్రయోజనం కలగడం లేదు ప్రయాణంలో కొంతమంది నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. నిబంధనలు పట్టించుకోకుండా.. కనీస బాధ్యత వహించకుండా

5లో

# మహా ప్రసాదానికి మహా అపచారం



**భారత జన కళ్యాణ ప్రధాన కార్యదర్శి పవ్వార్ అన్నారావు**

తిరుపతి,సెప్టెంబర్ 22,మనం న్యూస్: తిరుమల శ్రీవారి భక్తులకు మహా ప్రసాదమైన లడ్డుకు మహా అపచారం జరిగిందని భారత జన కళ్యాణ ప్రధాన కార్యదర్శి పవ్వార్ అన్నారావు ఒక ప్రకటనలో పేర్గొన్నారు. ఈనాడు భారతదేశంలోని పుణ్యక్షేత్రాలలో ఎంతో ఖ్యాతి చెందిన శ్రీవారి లడ్డు భారతదేశానికి వన్నె తెచ్చినది 100 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీవారి లడ్డు రారాజుగా నిలువవలసిన ఈ సమయంలో ప్రతిష్టపాలు చేశారు. టీటీడీ లడ్డూల తయారీలో లాభనష్టాలను బేరీజు చేయకూడదని ఇందులో ఏ ఒక్కరి మూలధనం లేదని భవిష్యత్తులో లడ్డూల ధర తగ్గించినా కూడా ఏ విధమైన నష్టము రాదని అందుకు కారణం విశ్వమానవలికి శ్రీవారి లడ్డు సందాన కర్తగా వ్యవహరిస్తుం దన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయమునందు పూర్వము వడ కూడా ఎంతో ప్రసిద్ధమైనదని విశిష్టమైనదని కూడా ద్రావిడ సాంప్రదాయాలలో శ్రీరంగం నడ శ్రీవల్లి పుత్తూరు జడ కాంచీపురం కోడై తిరుపతి వడ విష్ణు ఆలయాల్లో ఇవే ప్రసిద్ధమైనటువంటి విశేషమైన పేరుగాంచిన టువంటి ఖ్యాతిని తెప్పించినటువంటి విషయములు కానీ కాలక్రమేనా క్రీస్తు శకం 1715 ఆగస్టు 02 న శ్రీవారి లడ్డు ప్రవేశపెట్టడమైనది ఆనాటి నుండి నేటి వరకు స్వామివారి ప్రసాదాలలో లడ్డూ మొదటి స్థానం గా ప్రసిద్ధిగాంచినదని అనడంలో అతిశయోక్తి కావడం విశేషం. శ్రీరంగంలో స్వామివారి నడక అమ్మవారి జడ కాంచీపురం నుండి స్వామివారికి కొడై అనగా గొడుగు ఈ మూడు తిరుమల కి ప్రసిద్ధిగాంచినంటివని నేటికీ ఆయా ప్రదేశాల నుండి స్వామివారికి గరుడోత్సవం నాడు మోహిని అవతారంలో ఇవి రావడం విశేషం అదేవిధంగా వడ కూడా విశేషమైనది.

**తిరుపతి లడ్డుకు 300 సంవత్సరాల చరిత్ర**

తిరుమల శ్రీవారి ప్రసాదంగా లడ్డూల పంపిణీ కార్యక్రమం సుమారు 300 సంవత్సరాల క్రితమే ప్రారంభమైంది. 1715 ఆగష్టు 02న తొలిసారిగా లడ్డూను తిరుమల ప్రసాదంగా భక్తులకు అందించారని తెలుస్తుంది. 2010వ సంవత్సరం వరకు రోజుకు లక్ష వరకు లడ్డూలను తయారు చేసేవారు. ఆ తర్వాత భక్తుల రద్దీ పెరిగింది పెరిగిన రద్దీకి అనుగుణంగా ప్రస్తుతం రోజుకు 3.20 లక్షల లడ్డూలను తయారు చేస్తున్నారు. ఇంకా తిరుమల శ్రీవారి లడ్డూలకు 2014 లో జీఐ గుర్తింపు కూడా లభించడం విశేషం. తిరుమల శ్రీవారి లడ్డులకు పేటెంట్, ట్రేడ్ మార్క్ కూడా ఉంది.

**లడ్డూల కంటే ముందు తిరుమలలో శ్రీవారి ప్రసాదంగా బూందీని అందించేవారు**

లడ్డూల కంటే ముందు శ్రీవారి ప్రసాదంగా తిరుమలలో బూందీని అందించే వారిని తెలుస్తుంది క్రీస్తుశకం 1803లో బూందీగా ప్రారంభమైన తిరుమల ప్రసాదం కార్యక్రమంలో 1940 నాటికి లడ్డుగా మారినట్లు మరి కొంతమంది పండితులు చెబుతున్నారు. దీంతో 1940 ని ప్రామాణికంగా తీసుకుంటే లడ్డు వయసు వందేళ్ళలోపే అవుతుంది. ఇక పల్లవుల కాలం నుంచే శ్రీవారి ప్రసాదాలు పంపిణీ చేసినట్లు చారిత్రక ఆధారాలు చెబుతున్నాయి. అయితే విజయనగర సామ్రాజ్యంలోని రెండో దేవరాయలు కాలం

2లో



## తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు ఆహ్వానం

తిరుమల,22సెప్టెంబర్,మనం న్యూస్: తిరుమలలో అక్టోబర్ 4 నుండి 12వ తేదీ వరకు జరిగే శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విచ్చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును టీటీడీ ఈవో జె. శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి ఆహ్వానించారు. ఆదివారం ఉదయం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసానికి వచ్చిన టీటీడీ ఈవో, అదనపు ఈవో ఆయనకు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులలో ఒకరైన వేణుగోపాల దీక్షితులు, వేదపండితులు ముఖ్యమంత్రికి వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం ఆయనకు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందించారు.



## తమ పనులపై పలువురు టిడిపి నేతలను కలవడం తప్పా..?

**అధిష్ఠానం ఆదేశాలు శిరసా వహిస్తాం: మాలేపాటి, మన్నవ రవిచంద్ర**

కావలి, మనం న్యూస్, సెప్టెంబరు 22: తమ పనుల నిమిత్తం మంగళగిరిలో పలువురు టిడిపి, రాష్ట్ర మంత్రులను నాయకులను కలవడం తప్పు.. అని అందుకు తమపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు పేర్కొన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధిష్టానం జాతీయ నాయకులు, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ ఆదేశాలను సారం శిరసావహిస్తామని రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు పేర్కొన్నారు. కావలిలోని వారి కార్యాలయంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర తో కలిసి ఆదివారం పత్రికా విలేకరులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాలేపాటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వందరోజుల పాలనకు అభినందనలు తెలియజేశారు.

గత వైసిపి ప్రభుత్వం నకిలీ మద్యం అమ్మి వేల కోట్లు దోచుకున్నారని, ఇప్పుడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో

5లో



## ప్రజలకు మంచి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

5లో

# కూటమి ప్రభుత్వం - ప్రజల ప్రభుత్వం

**100 రోజుల పాలనపై ఆనందం వ్యక్తం చేస్తున్న ప్రజలు**

**నెల్లూరు 40వ డివిజన్‌లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం**

**ఎంపీ వేమిరెడ్డితో కలిసి పర్యటించిన రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**

**దీపావళి నాటికి మహిళలకు మూడు సిలిండర్ల పథకం అమలు**



నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): విమర్శకుల నోళ్లు మూయించేలా ప్రజలే కూటమి ప్రభుత్వ సుపరిపాలకు ఇది మంచి ప్రభుత్వమని కితాబిస్తున్నారని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 40వ డివిజన్‌లో ఆదివారం టీడీపీ శ్రేణులతో కలిసి మంత్రి పర్యటించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్‌తో పాటు వందలాదిగా తరలివచ్చిన టీడీపీ శ్రేణులతో కలిసి మంత్రి డివిజన్‌లో పర్యటిస్తూ ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను ప్రజలకు పంచుతూ... వారందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు కదిలారు. డివిజన్‌కు విచ్చేసిన మంత్రి నారాయణకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ క్రమంలో డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి, ఎంపీ, ప్రజాప్రతినిధులు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రజలకు వివరించారు.

కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు అధికారం చేపట్టిన తొలి 100 రోజుల్లోనే ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పనులు చేపట్టినందుకు సంతోషంగా ఉందని ప్రజలు చెబుతున్నారని చెప్పారు. పెన్షన్ల విషయంలో చెప్పిన మాట ప్రకారం రూ.3000 పింఛన్‌ను రూ.4000లకు చేశారని, దివ్యాంగులకు ఏకంగా రూ.6000 పెన్షన్ నగదు ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా కూటమి ప్రభుత్వం పెన్షన్ల విషయంలో చాలా మేలు చేసిందని ప్రజలు ఆనందంగా ఉన్నారని చెప్పారు. అలాగే ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న వారి కోసం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి 16437 మందికి ఉపాధి కల్పించేవిధంగా చర్యలు తీసుకున్నామన్నారు. మరో నాలుగు నెలల్లో కేంద్రప్రభుత్వం నుంచి మరికొంత మ్యాచింగ్ ఫండ్ వస్తుందని చెప్పారు. దీంతో స్థానికసంస్థల ప్రజాప్రతినిధులు ఎంతో సంతోషంగా ఉన్నారని తెలియజేశారు. పేదవాడు 5 రూపాయలకే కడుపునిండా భోజనం చేసే అన్నక్యాంటీన్లను మూయించి పేదల నోటికాడ కూడు తీయించిన శాపమే కొట్టి జగన్‌కు 11 సీట్లకే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. అలాంటి కూటమి ప్రభుత్వం రాగానే పేదలను దృష్టిలో పెట్టుకుని చెప్పిన మాట ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా అన్నక్యాంటీన్లను రీఓపెన్ చేశామని తెలియజేశారు. టీడీపీ మీద కోపంతో శాడిస్ట్, సైకోగా మారిన జగన్ పేరు మార్చుకోవచ్చు కదా అంటూ తనదైన శైలీలో ఛలోక్తులు విసిరారు. కూటమి ప్రభుత్వం రాగానే ప్రజలకు నష్టం సమకూర్చే ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు చేశామని చెప్పారు. అయితే ఎక్కడ కూడా వెనకడుగేయకుండా సీఎం చంద్రబాబు క్షేత్రస్థాయిలో ఉండి సహాయ చర్యలు చేపట్టారని చెప్పారు. గతంలో జగన్‌మోహన్‌రెడ్డి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టిన దాఖలాలు లేవని మండిపడ్డారు. జగన్ పాలనలో రాజ్యసభ్యులు సీఎం చాంబర్‌కు వెళ్లలేని పరిస్థితి ఉండేదన్నారు. కానీ ప్రస్తుతం సీఎం చంద్రబాబునాయుడు సమయపాలన పాటిస్తూ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని కొనియాడారు. టీటీడీ విషయంలో రివర్స్ టెండరింగ్ ద్వారా సర్వం నాశనం చేశారని మండిపడ్డారు. ప్రస్తుతం రివర్స్‌టెండరింగ్ విధానాన్ని కూడా రద్దు చేయడం జరిగిందని చెప్పారు. మున్సిపల్ శాఖకు రావాల్సిన నిధులన్నీ జగన్ డైవర్ట్ చేసి ఖజానాను ఖాళీ చేశారని మండిపడ్డారు. కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చాక పరిస్థితులన్నింటిని చక్కదిద్దడం జరుగుతుందని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం దీపావళికి మహిళలకు మూడు సిలిండర్ల పథకాన్ని అమలు చేస్తామని తెలియజేశారు. గత ప్రభుత్వం వల్ల గాడి తప్పిన పాలనను ఓ ప్రణాళికాబద్ధంగా సక్రమంగా చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని, ప్రజలు కాస్త ఓపికపడితే సంవత్సరం లోపు అంతా చక్కదిద్దుకుంటుందని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ మల్లవరపు సూర్య తేజ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# విజృంభిస్తున్న విష జ్వరాలు

**నమోదవుతున్న డెంగ్యూ జ్వరాలు**

**10మందిలో 6మందికి డెంగ్యూ గా నిర్ధారణ**

**విష జ్వరాలు బారిన పడుతున్న చిన్న పిల్లలు**

**జ్వర పీడితలతో ప్రైవేట్ హాస్పిటల్స్ కిటకిట**

**పారిశుద్ధ్యం లోపమే అంటున్న ప్రజలు**

కందుకూరు (మనం న్యూస్): విష జ్వరాలు విజృంభించడంతో చిన్నపిల్లలు రోగాల బారిన పడుతున్నారు. కందుకూరు పట్టణంలోని ప్రభుత్వ ,ప్రైవేటు హాస్పిటల్స్ లో జ్వర పీడిత బాధితుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. వాతావరణ మార్పులు కారణంగా ఇటీవల తీవ్రమైన ఎండలు అనంతరం చిరుపార్టీ వర్షాలు పడటంతో వాతావరణంలో మార్పులతో పాటు, పారిశుద్ధ్యం లోపించడంతో విష జ్వరాలు ప్రబలుతున్నట్లు వైద్య అధికారులు సూచిస్తున్నారు. చిన్నపిల్లలలో విష జ్వరాలు, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి జ్వరాలు ప్రబలటం ఆందోళన కలిగిస్తుందని వైద్యులు పేర్కొంటున్నారు. పదిమంది జ్వర పీడితులకు రక్త పరీక్షలో నిర్వహిస్తే దాదాపు 6 మందికి డెంగ్యూ నిద్ధారణ అవుతున్నాయని వైద్యులు వెల్లడిస్తున్నారు. చిన్నపిల్లలు జ్వరాల బారిన పడటంతో ప్రైవేట్ హాస్పిటల్స్ కిటకిటలాడుతున్నాయి. జ్వరాల చికిత్స కోసం దాదాపుగా 10వేల నుంచి 15 వేల రూపాయలు ఖర్చవుతుందని బాధితులు వెల్లడిస్తున్నారు.

**విష జ్వరాలు పట్ల అవగాహన కల్పించాలి**




విష జ్వరాలు పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని ప్రజల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు . పారిశుద్ధ్య కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టి దోమల నివారణకు చర్యలు చేపట్టాలని పేర్కొంటున్నారు. వైద్యాధికారులు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# గాండ్ల కుల బాంధవులకు ఆత్మీయ సన్మానం

**అఖిల గాండ్ల తేలికుల ఉద్యోగ ఉపాధ్యాయ ఫ్యాన్సీ నర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు: వాకాడు హరికృష్ణ**

**తెలుగుదేశం పార్టీ గాండ్ల సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు : వేలూరు జగన్నాథం**



తిరుపతి సెప్టెంబర్ 22 మనం న్యూస్ : అఖిల గాండ్ల తెలుకుల సంక్షేమ సంఘం తిరుపతి చిత్తూరు జిల్లాల వారు శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలు లో అందరూ కలిసిమెలిసి విజయవంతంగా కార్యక్రమాన్ని నిర్వహించినందుకు తెలుగుదేశం పార్టీ గాండ్ల సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు జగన్నాథం ఆధ్వర్యంలో తమ గాండ్ల కుల బాంధవులను ఘనంగా సన్మానించారు .

అఖిల గాండ్ల తేలికుల ఉద్యోగ ఉపాధ్యాయ ఫ్యాన్సీ నర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు వాకాడు హరికృష్ణ సహకారంతో తిరుపతిలోని సత్యనారాయణపురం సమీపంలోని వి.హెచ్.కె ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సినీ నటుడు మరియు టీవీ సీరియల్ నటుడు బాలాజీ విచ్చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కుల సంఘంలో ఇంత ఘనంగా కాణిపాక బ్రహ్మోత్సవాలలో పాల్గొని విజయవంతం చేసిన కుల బాంధవులందరికీ నా కృతజ్ఞతాభివందనాలు తెలిపారు . అలాగే ఈ కార్యక్రమం ఇంత విజయవంతంగా జరగడానికి తమ కుల సంఘ నాయకులు జగన్నాథం కృషి పట్టుదల తమ కులం పైనున్న గౌరవాన్ని తమ కులంలోని ప్రజలను ఎదగాలని ఆలోచిస్తూ తను చేసే కార్యక్రమాలు ఎప్పటికప్పుడు నాకు తెలుస్తున్నాయని అలాగే ఉద్యోగ సంఘాల నాయకులు వారు కూడా తమ కులాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు వారు ప్రయత్నాలను చూస్తున్నారని ఈ సందర్భంగా జగన్నాథం ను కొనియాడారు . అలాగే సభ నిర్వాహకులు జగన్నాథం మాట్లాడుతూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలలో తమ కులస్తుల చేసిన సహస్ర కలిశాలతో ఊరేగింపు అలాగే స్వామివారికి పాలాభిషేకం , తిరు కళ్యాణోత్సవం కార్యక్రమంలో అనేక ప్రాంతాల నుంచి విచ్చేసి తమ కుల బాంధవులు బాధ్యతతో ప్రతి ఒక్కరూ అత్యంత ఘనంగా ఆ కార్యక్రమా నిర్వహించి నందుకు తన వంతు ప్రోత్సాహంగా మా కుల బాంధవులు అందరికీ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని అన్నారు .

ఈ కార్యక్రమంలో కాణిపాకం గిరి , శంకర్ మూర్తి , తిరువల్లూరు నారాయణశెట్టి , ఆర్ముగం ,నగేష్ , శ్రీకాళహస్తి రాజేంద్ర , కుల సంఘ పెద్దలు అలాగే అభయ హస్త గోవింద సేవా మండలి సత్సంగం గురువు చంద్రమౌళి పతాంజలి యోగ గురువు ప్రభాకర్ గురువు అలాగే జగన్నాథం మిత్ర బృందం కొండా రామారావు , శాకం ప్రభాకర్, రోహిత్ సుబ్రహ్మణ్యం , ఆర్టిస్ట్ చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమానికి విచ్చేసిన తమ కుల బాంధవులు అందరికీ జగన్నాథం తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాధాలతో పాటు ఫ్రూట్స్ ను ఇచ్చి దృశ్యాలవాలతో సన్మానించారు .

### చంద్రబాబు నాయుడు తన రాజకీయ ప్రయోజనాల కోసం

# ఆ దేవుని కూడా వదల లేదన్నారు

**మాజీ అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి**



తిరుపతిటౌన్,22సెప్టెంబర్,మనం న్యూస్: తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం నెయ్యికి బదులుగా జంతువుల కొవ్వును వాడిందంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా చెలరేగుతున్న దుమారం పై స్పందించిన మాజీ అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి. ఆదివారం తిరుపతిలోని తననివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ తిరుమల లడ్డూపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం ద్వారా చంద్రబాబు నాయుడు తన రాజకీయ భవిష్యత్తుకు సమాధి కట్టుకుంటోన్నాడని విమర్శించారు. రాజకీయ ప్రయోజనాల కోసం దేవదేవుడిని కూడా వదలలేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో శ్రీవారిని, తిరుమల ఆలయాన్ని అడ్డుపెట్టుకుని ఎన్నో ఆరోపణలు గుప్పించారని, తీరా తాము అధికారంలోకి వచ్చాక వాటిని నిరూపించలేక చేతులెత్తేశారని విమర్శించారు. ఇప్పుడు కొత్తగా జంతువులు, చేపల కొవ్వుతో తిరుమల లడ్డూలను తయారు చేశారనే కొత్త పాట పాడుతున్నాడని మండిపడ్డారు.తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారి మీద అభాండాలు వేసి చంద్రబాబు ఘోరమైన అపచారం చేశాడని, దానికి తగిన మూల్యాన్ని చెల్లించుకోక తప్పదని భూమన అన్నారు. చంద్రబాబు ఉద్దేశపూరకంగా చేసిన అపచారాలను స్వామివారు ఎప్పటికీ క్షమించబోరని చెప్పారు. తాము తప్పు చేస్తే రక్తం కక్కుకుని చావాలని శ్రీవేంకటేశ్వరస్వామిని కోరుకుంటోన్నానని, టీడీపీ తప్పు నిరూపించడానికి సుప్రీంకోర్టు జడ్జితో విచారణకు సిద్ధమా? అని ప్రశ్నించారు.

టీటీడీ రిపోర్టులను బయటపెట్టింది తిరుమల అధికారులు కాదని, టీడీపీ కార్యాలయం నుంచి అది ఎలా బయటికి వచ్చిందని భూమన కరుణాకర్ రెడ్డి ప్రశ్నించారు. నెయ్యి నాణ్యతను పరీక్షించడానికి నియమించిన కమిటీలో టీడీపీ ఎమ్మెల్యేలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, మంత్రి పార్ధసారథి ఉన్నారని వాళ్లు ఈ విషయంపై ఎందుకు మాట్లాడట్లేదని అన్నారు.శ్రీవారి ఆలయ ప్రతిష్ఠ దిగదార్చే విధంగా ఎవరు మాట్లాడినా ప్రజలు ఖండించాలి తెలిపారు..





# స్టాండింగ్ కమిటీ ఎన్నికలలో విజయం సాధించాలి

**వైస్సార్సీపీ అధికార ప్రతినిధి భూమన కరుణాకర రెడ్డి.**

తిరుపతిటౌన్,22సెప్టెంబర్,మనం న్యూస్: తిరుపతి వైస్సార్సీపీ కార్పొరేటర్లతో ఏర్పాటు సమావేశంలో పార్టీ అధికార ప్రతినిధి మాజీ శాసనసభ్యులు/ మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి, ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, భూమన అభినయ్ రెడ్డి పాల్గొన్నారు.త్వరలో జరగనున్న కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ ఎన్నికల నేపథ్యంలో కార్పొరేటర్లకు భూమన అభినయ్ రెడ్డి దిశా నిర్దేశం చేసారు.వైస్సార్సీపీ అభ్యర్థులను బల పరిచి స్టాండింగ్ కమిటీ ఎన్నికలలో విజయం సాధించాలని సూచించారు.ఇందులో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

### జగన్మోహన్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి లు తిరుమలలో

# తలనీలాలు సమర్పించి శాంతి యాగంలో పాల్గొనాలి..

**తిరుమల శ్రీవారి లడ్డు అపవిత్రంతో అపచారం జరిగితే మఠాధిపతులు, పీఠాధిపతులు ఏం చేస్తున్నారు..**

**తిరుమలలో మఠాలు కట్టుకొని వ్యాపారాలు చేస్తున్నారా..**

**శ్రీవారి లడ్డును కించపరిచేలా ఎవరైనా మాట్లాడితే నాలుక కోస్తాం: కిరణ్ రాయల్..**





తిరుపతిలో జనసేన నేత కిరణ్ రాయల్ ఆదివారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. శ్రీవారి చిత్రపటానికి లడ్డు ప్రసాదాన్ని నైవేద్యంగా పెట్టి జనసేన నేతలు హారతులు ఇచ్చారు. ఈ సమవేశం లో కిరణ్ రాయల్ మాట్లాడుతూ.. తిరుమల లడ్డు ప్రసాదం తిరుపతి వాసులకు, హిందువులైన ప్రతీ ఒక్కరికీ ఎమోషన్ అన్నారు. తిరుమల శ్రీవారి లడ్డు అపవిత్రంతో అపచారం జరిగితే మఠాధిపతులు, పీఠాధిపతులు ఏం చేస్తున్నారా న్నారు. తిరుమలలో మఠాలు కట్టుకొని వ్యాపారం చేయడం పీఠాధిపతుల పని కాదని ఇలాంటి మహా పాపం జరిగినప్పు డు స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీవారి లడ్డూలో రూ. 500 కోట్ల స్కాం జరిగిందని, వైసీపీ నేతలు తిరుమల పవిత్రతను మంట గలిపారని, ఎన్నికలకు ముందు లడ్డూ వ్యవహారం బయటకు వచ్చి ఉంటే వైసీపీ నే కాదు జగన్ కూడా ఘోరంగా ఓడిపోయి ఉంటాడన్నారు. లడ్డును కించ పరిచే విధంగా కొందరు మాట్లాడుతున్నారని, అలా ఎవరైనా మాట్లాడితే నాలుక కోస్తామన్నారు. జగన్మోహన్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి లు తప్పు చేయలేదని భావిస్తే తిరుమ లకు వచ్చి తలనీలాలు సమర్పించాలని, తిరుమలలో జరగ నున్న శాంతి యాగం లో పాల్గొనాలాన్నారు. లడ్డూ వ్యవ హారంలో తప్పు చేసిన వారి అరెస్టులు జరిగేంత వరకు వెన క్కి తగ్గే ప్రసక్తే లేదన్నారు. సినీనటుడు ప్రకాష్ రాజ్ నాస్తి కుడని, లడ్డు వ్యవహారంలో విచారణ జరిపి తప్పు చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అ న్నందుకు వారిని ప్రకాష్ రాజ్ విమర్శించడం మంచి పద్ధతి కాదన్నారు. రోజా, పెద్దిరెడ్డి టిక్కెట్ల బాగోతం బయట పడిం దని, మంత్రి హోదాలో రోజుకు వెయ్యి టిక్కెట్లను రోజా, పెద్దిరెడ్డి అమ్ముకున్నారని.. రోజా, పెద్దిరెడ్డిలు జైలుకె ళ్ళడం ఖాయమని స్పష్టం చేశారు. మీడియా సమావేశంలో.. సువ ఎన్ బాబు, మనోజ్, గోపి స్వామి, సుమంత్, శ్రీనివా సులు, సిద్దు, సుధాకర్, శేషాద్రి, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

# మహా ప్రసాదానికి మహా అపచారం

(మొదటి పేజీ తరువాయి)

నుంచి ప్రసాదాల సంఖ్య పెంచినట్లు చరిత్రకారులు చెబుతున్నారు. అన్ని లడ్డులలో కంటే తిరుపతి లడ్డుకు ఉన్న ప్రాముఖ్యత దేనికి లేదంటే అతిశయోక్తి కాదు ఎందుకంటే దీని రుచి, సువాసన ప్రపంచంలో ఏ లడ్డుకు ఉండదు. అందుకే ఈ లడ్డులకు జియోగ్రాఫికల్ పేటెంట్ హక్కు లభించింది. అంటే దీని తయారీ విధానాన్ని ఎవరు అనుసరించకూడదు అని అర్థం. భక్తులు భక్తిశ్రద్ధలతో మహా ఇష్టంగా స్వీకరించే ప్రసాదాలలో తిరుపతి లడ్డుకు తొలి స్థానం తిరుమల ఆలయంలో ప్రసాదంలో 15వ శతాబ్ది నుంచి 20వ శతాబ్ది తొలినాళ్ల వరకు ఇప్పుడు లడ్డుకి ఉన్న స్థానం వడకు ఉండేది. అప్పట్లో శ్రీవారికి నైవేద్య వేళలు ఖరారు. చేశారు ఈ సమయాల్లోనే భక్తులు ప్రసాదాలు పంచేవారు అప్పట్లో కొండమీద భోజన సదుపాయాలు ఉండేవి కావు ఈ ప్రసాదాలే భక్తుల ఆకలి తీర్చేవి. ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధ్వర్యంలో మహంతులు తిరుమల ఆలయ నిర్వహణ చూసే రోజుల్లో 19వ శతాబ్ది మధ్యభాగంలో తీపి బూంది ప్రవేశపెట్టారు. 1940 నాటికి అదే లడ్డుగా మారింది క్రమేపి వడ స్థానాన్ని లడ్డు సంపాదించుకుంది ఇప్పుడు లడ్డులకు డిమాండు ఎంతో ఉంది. ఈ లడ్డు తయారీ కోసం ప్రత్యేకమైన పద్ధతులను పాటిస్తారు ఈ ప్రసాదం తయారీ కోసం స్వచ్ఛమైన శెనగపిండి, పటిక బెల్లం, నెయ్యి, ఎండు ద్రాక్ష, యాలకులు, జీడిపప్పు, కర్పూరం, మొదలైన పదార్థాలు ఉపయోగిస్తారు. కావున

శ్రీవారి మహా ప్రసాదమైన లడ్డూలు చాలా ప్రతిష్టమైనదని మరియు పవిత్రమైనది ఈ మహా ప్రసాదం ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచినది ఈ విశ్వ మానవాళికి శ్రీవారి మహా ప్రసాదమైన లడ్డుకు అగోచరమైన దివ్య సంబంధంతో తిరుమలలో విశ్వవిఖ్యాతిగాంచినది. శ్రీవారి కీర్తి ప్రతిష్టలను పెంపొందించుటలో లడ్డు ప్రధాన భూమికగా పోషించడం విశేషం శ్రీవారి లడ్డు వడ తయారీలో లాభనష్టాలను బేరీజు చేయడంలో ఎవరి మూలధనం లేదు ఇది కడు శోచనీయం అటువంటి మహా ప్రసాదానికి లాభనష్టాలు బేరీజి చేసుకొని కల్తీ పదార్థాలతో మహాప్రసాదమైన లడ్డుని అప్రతిష్టపాలు చేయడం చాలా బాధాకరం. దీనిని సనాతన ధర్మమైన హిందూ మనోభావాలు హిందూ ఆలయాల పట్ల ఈ విధముగా వ్యవహరించడం సోదించేదగ్గ విషయం ఈ విషయమును పూర్తిగా భారత జన కళ్యాణ ప్రధాన కార్యదర్శిగా కండించడం అయినదని తెలిపారు.



## ట్రాఫిక్ సిబ్బంది కి హెల్మెట్ లు పంపిణీ

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 22,మనం న్యూస్.తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఉత్తర్వుల తో శ్రీకాళహస్తిఎస్ డీపీవో నరసింహమూర్తి పర్యవేక్షణలో, శ్రీకాళహస్తి పెండ్లి మండపం వద్ద పట్టణానికి చెందిన యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీసెస్ వారి సహకారంతో రోడ్డు భద్రత నియమాలు వాటిని పాటించకపోతే జరిగే అనర్థాల గురించి పోస్టర్లు,బ్యానర్ లనుఆదివారం విడుదల చేశారు. అందులో భాగంగా ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అందరకు హెల్మెట్లు, రేడియం జాకెట్స్, బాటెన్సు, కంటి అద్దాలు,రెయిన్ కోట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమం లో పట్టణ సీఐ గోపి, సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతా

**ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 22,మనం న్యూస్: రానున్న ఐదేళ్లలో శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిధిలోని పేదవారి జీవితాల్లో వెలుగులు నింపుతామని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తెలిపారు.పాదయాత్రలో, ఇంటింటికి మీ బొజ్జలకార్యక్రమంలో పేదల పడుతున్న కష్టాలను కళ్లారా చూసామన్నారు. ముఖ్యంగా మైనార్టీ పేద కుటుంబాలు నేటికీ దీనస్థితిలో ఉన్నాయని ఇది నా తండ్రిపై ప్రమాణం చేసి చెబుతున్న మాటన్నారు.పార్టీలకతీతంగా కుల మత ప్రాంతాలకు అతీతంగా ప్రతి పేదవాడి బ్రతుకుల్లో మార్పులు తీసుకొస్తామన్నారు. ప్రభుత్వాలు మారుతున్న పేదల బ్రతుకుల్లో మార్పు కనిపించడం లేదని ఇది తనను వ్యక్తిగతంగా తీవ్ర ఆవేదన గురిచేసిందన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు, నిరుపేదలకు చేరాలని ఎక్కడైనా ప్రభుత్వ అధికారులు సంక్షేమ పథకాలకు కానీ కరెంటు మీటర్లకు కానీ లంచం అన్నమాట వినిపిస్తే తన నెంబర్ కు ఫిర్యాదు చేయాలని వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.లంచం అడిగిన అధికారుల పై శాఖపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామన్నారు.తుది శ్వాస వరకు తన తండ్రి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత కీర్తిశేషులు మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి బాటలో పయనిస్తామన్నారు. నియోజకవర్గ అభివృద్ధి తన లక్ష్యంగా పని చేస్తామన్నారు.

## జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్‌కి స్వాగతం పలికిన కోలా ఆనంద్



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 22,మనం న్యూస్.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి సభ్యత్వాల నమోదు ఇన్చార్జి మీనన్ కి రేణిగుంట విమానాశ్రయం లో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్స్వాగతం పలికారు. డిల్లీ నుంచి ఎయిర్ ఇండియా విమానంలో తిరుపతికి తన కుటుంబ సభ్యులతో చేరుకున్న బిజెపి జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్ కి శ్రీకాళహస్తీశ్వరా స్వామి వారి దేవస్థాన శేష వస్త్రం కప్పి, తీర్థప్రసాదాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ అరవింద్ మీనన్ పశ్చిమ బెంగాల్ లో అట్టడుగు స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించి అసెంబ్లీ ఎన్నికలలో అత్యధిక ఎమ్మెల్యే స్థానాలు బిజెపి కైవసం చేసుకుందన్నారు.ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీజేపీ పార్టీ సభ్యత్వాలు నమోదు ప్రక్రియకు ఇన్చార్జిగా జాతీయ పార్టీ నియమించిదని కోలా ఆనంద్ తెలిపారు. అనంతరం తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారి దర్శార్థం బయలుదేరి వెళ్లారు.

కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాసులు, జిల్లా కమిటీ అధ్యక్షులు చంద్రప్ప, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జ్ఞానగారి పోలయ్య, గిరిధర్ సాయి, నాని, చైతన్య రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పంచాయతీ పరిశుద్ధ కార్మికులకు వైద్య శిబిరం.

**చంద్రగిరి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ**

చంద్రగిరి సెప్టెంబర్ 22 మనం న్యూస్ : నేడు పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చంద్రగిరి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ అన్నారు. ఆదివారం పత్రిక సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వైద్యా విధాన పరిషత్ ఆదేశాల మేరకు స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పంచాయితీ కార్మికులకు వైద్య శిబిరాన్ని సద్వియోగం చేసుకోవాలని సోమవారం చంద్రగిరి ఏరియా ఆసుపత్రి లో ఉదయం 8 గంటల నుండి సాయంకాలం 6 గంటల వరకు వైద్య శిబిరం ఉంటుందని తెలిపారు.


## మహా ప్రసాదం లడ్డూలు కల్తీ చేసిన వారిపై చర్యలను కోరుతూ...

**మాజీ సీఎం జగన్, ధర్మారెడ్డి, వైవి దిష్టిబొమ్మల కాల్చివేత**




పుంగనూరు సెప్టెంబరు 22 మనం న్యూస్ : ప్రపంచ దేశాల్లో ప్రసిద్ధి చెందిన శ్రీవారి మహా లడ్డూ ప్రసాదాలు కల్తీచేసి జంతు సంబంధ కొవ్వును ఉపయోగించిన ఘటనలో బాధ్యులైన అప్పటి సిఎం జగన్, వైవిసుబ్బారెడ్డి, కరుణాకరరెడ్డి ఇవో ధర్యారెడ్డిలను వెంటనే అరెస్టువేయాలని కోరుతూ పుంగనూరు బిజెపి కూటమినాయకులు ఆందోళన నిర్వహించారు. ఈమేరకు ఆదివారం మధ్యాహ్నం బిజెపి, జనసేన కూటమి నాయకుల ఆధ్వర్యంలో పట్టణంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. తిరుమల ఆలయాన్ని అపవిత్రం చేసిన వారు మట్టిలో కలసిపోయారని, ఇప్పుడు వేవుని ప్రసాదాలలో కల్తీదేసి అపవిత్రం చేసిన వారు నాశనమైపోవాలంటూ నినదించారు. ఇప్పటికీ తితిదేలో అన్యమతస్తులు అధికారులుగా, ఉద్యోగులుగా ఉన్నారని, వారిని వెంటనే తొలగించడం వల్ల భవిష్యత్తులో ఇలాంటి ఉపద్రవాలు నివారించవచ్చున్నారు. ఈసందర్భంగా మాజీ సిఎం జగన్, తితిదే చైర్మన్ ఇవోలుగా పనిచేసిన వారి దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బగ్గిడి గోపాల్, బిజెపి నాయకులు నర్సింహులు, టివిఎస్ ప్రసాద్ నానబాల కుమార్, మల్లికారాణి, దేశం మండలాధ్యక్షుడు మాధవరెడ్డి. జనసేన నాయకులు. విరూపాక్షి, చిన్నా, హిందూసంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## తిరుమల లడ్డు తయారీ అవినీతిపై నిరసన



రామసముద్రం ,సెప్టెంబర్ 22 మనం న్యూస్:తిరుమల లడ్డు తయారీ అవినీతిపై నిరసన ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయంలో లడ్డు తయారీ నిర్వహణలో అవినీతి జరిగిందంటూ నిరసన తెలియజేస్తున్న వెంకటేశ్వర స్వామి భక్తులు రామసముద్రం మండలం పంచాయితీ కేంద్రంలో లడ్డు తయారీ లో జరిగిన అవినీతి పై వెంకటేశ్వర స్వామి భక్తులు నిరసన తెలియజేశారు .లడ్డు తయారీలో ఆవు కొవ్వు మరియు పంది కొవ్వు చేపల నూనె వాడకంపై నిజానిజాలు బయటికి తీసి గత తిరుమల దేవస్థానం పాలకమండలి పై విచారించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భక్తమండలి కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు టిడిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి సౌజన్యంతో ఉచితంగా 50 వేలు విలువ చేసే ఇంజక్షన్




కనిగిరి సెప్టెంబర్ 22 మనం న్యూస్: కనిగిరి నియోజకవర్గం కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో హార్ట్ స్ట్రోక్ వచ్చిన పేషెంట్లకు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సౌజన్యంతో టెనెక్టె ప్లేస్ 40 అందుబాటులోకి వచ్చింది. ఈ ఇంజక్షన్ హార్ట్ స్ట్రోక్ వచ్చిన పేషెంట్లకు ప్రైవేటు వైద్యశాలలో 50 వేలకు ఇస్తున్నారు.ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి కనిగిరి ప్రభుత్వ వైద్యశాలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దేందుకు ఇప్పటికే కార్య చరణ మొదలుపెట్టారు. దాతల సహకారంతో పేద, మధ్య తరగతి వారికి అరుదైన వైద్యం అందుబాటులోకి తీసుకురావడానికి ఎల్లవేళలా కృషి చేస్తున్నారు. వైద్య వృత్తిలో ఉన్న ఉగ్ర నరసింహారెడ్డి శాసనసభ్యులు అయినందున ప్రజల ఆరోగ్య, యోగక్షేమాలు గుర్తిస్తున్నారని అందులో భాగంగా కనిగిరి ప్రభుత్వ వైద్యశాలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేయాలనే బృహత్ సంకల్పంతో అభివృద్ధి చేస్తున్నారని కనిగిరి ప్రాంత ప్రజలు అభినందిస్తున్నారు.

## 100 రోజుల్లో రాష్ట్రంలో జన రంజక పాలన



కనిగిరి సెప్టెంబర్ 22 మనం న్యూస్ : కనిగిరి నియోజకవర్గం సిఎస్ పురం మండలం రేగులచెలుక గ్రామంలో ఆదివారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ అస్తవ్యస్త పాలనతో రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ ఫలాలను అందించి కేవలం 100 రోజులలోనే మంచి పేరు తెచ్చుకున్న ప్రభుత్వమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి డీఎస్సీ ప్రకటన, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పెంపు, అన్న క్యాంటీన్లు ప్రారంభించినట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో మరింత పారదర్శకత పాలన అందించి ప్రజల మన్ననలు పొందుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్ పురం మండలం, అధికారులు, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవే జీవిత పరమార్థం- ఉత్తమ అవార్డు గ్రహీత జనార్దన్ రెడ్డి

**ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు చేతుల మీదుగా అరుణ, పావనిలకు అవార్డుల ప్రధానం**



చిన్నగొట్టిగల్లు సెప్టెంబర్ 22 మనం న్యూస్: ప్రజాసేవ చేయడంలోనే జీవిత పరమార్థం దాగి ఉందని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న కరస్పాండెంట్ జనార్దన్ రెడ్డి అన్నారు. ఆదివారం తిరుపతి సాంస్కృతిక విశ్వవిద్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అమీర్పేట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు ప్రధానోత్సవం కార్యక్రమం జరిగింది. తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, సాంస్కృతిక విద్యాపీఠం వైస్ ఛాన్సలర్ కృష్ణ మూర్తి లు ముఖ్య అతిథులుగా పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో భాకరాపేట శ్రీ సాయిరాం హైస్కూల్ కరస్పాండెంట్ జనార్దన్ రెడ్డి, పాఠశాల మేనేజ్మెంట్ ఇన్చార్జి అరుణ, ఉపాధ్యాయురాలు పావని లు అందించిన ఉత్తమ సేవలకు ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులను, ఎమ్మెల్యే శ్రీనివాసులు వైస్ ఛాన్సలర్ కృష్ణమూర్తి ల చేతులు మీదుగా అందుకున్నారు. అవార్డు గ్రహీతలైన కరస్పాండెంట్ జనార్దన్ రెడ్డి అరుణ పావని లకు పాఠశాల యాజమాన్యం తమ అభినందనలు తెలియజేశారు.

## గురువులకు ఘన సన్మానం






సోమల సెప్టెంబర్ 22 మనం న్యూస్ఫ తమకు విద్య నేర్పించి ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి కారణమైన గురువులందరికి పూర్వపు విద్యార్థులు సోమలలో ఘన సన్మానం చేశారు. ఆదివారం సోమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1981- 82 సంవత్సరం నందు పదవ తరగతి చదివిన విద్యార్థులు తమ గురువులను సన్మానించడానికి గెట్ టు గెదర్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అప్పట్లో చదువుకున్న విద్యార్థులు అందరూ తమ కుటుంబ సభ్యులతో హాజరయ్యారు. స్నేహితులందరూ తమ క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తమ ఎదుగుదలకు కృషి చేసిన ఉపాధ్యాయులు సేవలను కొనియాడారు. తమకు చదువులు చెప్పిన పలువురు విశ్రాంత ఉపాధ్యాయులకు, హెచ్ఎంలకు నివాళులర్పించారు. అనంతరం గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమం లో విశ్రాంత ఉపాధ్యాయులు కాశీంసాహెబ్, రంగారెడ్డి, రాయప్పరెడ్డి, మల్లికార్జున రామసుబ్బాశర్మ పాల్గొన్నారు. పూర్వపు విద్యార్థులు షకీల్ రమాపతి ఉమశంకర జీసీకే ప్రసాద్ శీన రత్న ఎండీ గౌస్ రామ్మోహన్ వాసువాంబ విజయ ప్రేమరాంబతో పాటు పలువురు హాజరయ్యారు.

## అవంతి లెదర్స్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన...




వరదయ్యపాలెం, సెప్టెంబర్ 22, మనం న్యూస్,వరదయ్యపాలెం మండలంలోని అవంతి లెదర్స్ పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ దనేకుల వాసుదేవరావు ఆధ్వర్యంలో తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి వైద్యాశాల వారి సౌజన్యంతో ఆదివారం అవంతి లెదర్స్ పరిశ్రమలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మొత్తం 147 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 24 మందికి కంటి సంబంధిత (చుక్కడాలు) ఆపరేషన్ చేయాలనీ నిర్ధారించారు.వైద్య శిబిరం అనంతరం ఆపరేషన్ అవసరం అయిన వారిని తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద కంటి వైద్యాశాల కి పంపుతున్నట్లు అవంతి లెదర్స్ పరిశ్రమ జనరల్ మేనేజర్ నార్ల లీల కృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి వైద్యాశాల డాక్టర్ భవ్య, వారి సిబ్బంది,అవంతి సిబ్బంది వేంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.











# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల,22 సెప్టెంబర్,మనం న్యూస్: కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని ఆదివారం ఉదయం నైవేద్య విరామ సమయం అనంతరం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. అందులో ప్రధానంగా ఉడిపి కృష్ణాపురం విద్యాసాగరతీర్థ స్వామిజీ, తమిళనాడు హైకోర్టు జస్టిస్ డి. కృష్ణ కుమార్, తిరుపతి కలెక్టర్ వెంకటేశ్వర్ మరియు చిత్తూరు కలెక్టర్ విద్యాధరి, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్, తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ వేరు వేరుగా శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయక మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా టీటీడీ అధికారులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

**నీచ నికృష్టమైన అవినీతి, అధికార మదంతో**

# తిరుమల శ్రీవారి దేవస్థానం ప్రాశస్త్యాన్ని అప్రతిష్ట పాలు



ఈరోజు తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ తన నివాసం నందు ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ సమావేశంలో మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదం లో కల్తీ నెయ్యి వాడడం తద్వారా దేవస్థానాన్ని అప్రతిష్ట పాలు చేసిన వైసీపీ ప్రభుత్వం లోని కరుణాకర్ రెడ్డి పాలక మండల చైర్మన్ గా ఉన్నప్పుడే జరిగిన విషయాలన్నిటిని కూడా ఇప్పిడిప్పుడే బయటకు వస్తున్న సందర్భంలో తగుతున్న అమ్మా అని సిగ్గు ఎగ్గు లేకుండా కరుణాకర్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడడం దెయ్యాల వేదాలు వల్లించిన చందంగా ఉందని ఇలాంటి ఘటనలు మీ పాలనలో జరిగిందేగాని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఏ రోజు కూడా ఇలాంటి నీచ నికృష్టమైన అవినీతి కార్యక్రమాలు దేవస్థానం నందు జరగలేదని మీరు మీ వందిమా గదులైన ధర్మారెడ్డి వై వి సుబ్బారెడ్డి అందరూ కోటరీగా ఏర్పడి దేవస్థానం ప్రాశస్త్యాన్ని అప్రతిష్ట పాలు చేసిన ఘనత మీకే దక్కింది ఈరోజు నిజాలు బయటపడుతున్నప్పుడు విచారణకు సంసిద్ధం కాకుండా మీరు కోర్టులకు ఎందుకు వెళ్తున్నారు అని ప్రశ్నించారు కరుణాకర్ రెడ్డి గారు మీరే ఒకప్పుడు దేవుడు దేవుడిని దేవుడు ఎక్కడున్నాడని ఆ నల్ల రాయిని చెప్పుతో కొడతానని ఒకప్పుడు నీవు సంబోధించిన విషయం మర్చిపోయావా రెడ్డి సనాతన ధర్మాలు తెలియని నీవు నాస్తికుడైన నీవు పాలక మండల చైర్మన్ గా అర్హుడు కావని మేము ఆ రోజుల్లోనే ర వ్యతిరేకించిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి కానీ అధికార మదంతో నువ్వు చేసినటువంటి అవినీతి అక్రమాలు దేవుడు కూడా చూసి ఓర్వలేకనే ఈరోజు ఈ లడ్డు కల్తీ విషయంలో మీ పాపాలు బద్దలవుతున్నాయని భయపడి మీకు మీరే శిక్ష వేసుకునే విధంగా మేము గాని మా పరిపాలనలో ఇలాంటి అవినీతి అక్రమాలు జరిగి ఉంటే మేము నెత్తురు కక్కుని చస్తామని మీడియా ముందు తెలుపుతున్నారు నిజమే ఈ శిక్ష కూడా ఆ దేవదేవుడే మీ నోటి ద్వారానే ప్రజలకు తెలియజేయడం శుభ పరిణామంగా ఉందని తెలియజేశారు ఒకప్పుడు మీ అధినాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు తిరుమలకు సంబంధించి ఏడుకొండలు కాదు మూడు కొండలు మాత్రమే యని ఉటంకించినప్పుడు తదుపరి పరిణామాలు ఏం జరిగాయని లోకానికే తెలిసింది కదా అలాంటి సంఘటనలు కళ్ళ ముందు జరిగిన కూడా ఆ దేవదేవుని ఆస్థానంలో ఇంకా మీరు ఈ పొరపాట్లు చేయడం భక్తులు మనోభావాలకు విరుద్ధంగా చేస్తున్న మీరు మీ వందిమాగదులు కూడా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు ఒకప్పుడు మీరు కోటి భగవద్గీత పుస్తకాలను పంచానని ఆధ్యాత్మికతను పెంపొందించే విధంగా చేశానని చెబుతూ చివరకు చూస్తే తిరుపతిలో ఒక పుస్తకం కూడా పంచిన పాపాన పోలేదు ఈ కార్యక్రమం ద్వారా కూడా దేవస్థానం సొమ్మును దోచేసుకున్న సంఘటన నీకే దక్కిందని ఏ రోజు కూడా ఏ పని చేసినా కూడా అవినీతి ప్రతిఫలాలను ఆశించే నీ వైసీపీ ప్రభుత్వం మీ అధినేత జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో అధికారులందరినీ కూడా భయభ్రాంతులను చేసి మీ చెప్పు చేతుల్లో పెట్టుకొని మీ అవినీతి పనులను విస్తృతంగా జరుపుకున్న ఘనత మీది అందులో భాగంగానే ఐఏఎస్ అధికారులు ఐపీఎస్ అధికారులు చాలామంది జైలు పాలైన సంఘటన ప్రజలందరికీ తెలిసిందే మా అధినాయకుడు ఎప్పుడు కూడా అధికారు లకు స్వేచ్ఛగా పరిపాలించమని సూచనలు ఇస్తారే తప్ప మేము ఎప్పుడూ బెదిరించి రాజకీయ లబ్ధి పొందడం లేదు నెయ్యి కల్తీ అయిన విషయం పాలకమండలిలోని బిజెపి సభ్యులు ఉన్నారు కదా వారు ఎందుకు ప్రశ్నించలేదని ఈరోజు ప్రెస్ మీట్ ద్వారా వారిని కూడా ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు మీరు మీరు పూసుకున్న బురదనంతా కూడా మిగిలిన వాళ్లకు కూడా పూసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు ఎవరిది మంచో ఎవరిది చెడు ఆ దేవదేవుడు అతి త్వరలోనే ఎవరికి జరగాల్సిన న్యాయం ఎవరికి పడాల్సిన శిక్షలను వారికి తప్పనిసరి అవుతుందని మీడియాకు తెలిపారు ఈపత్రికాసమావేశంలో కార్పొరేటర్ %=జ% మునిక్రిష్ణ రాష్ట్రమీడియాకోఆరినేటర్ శ్రీధర్ వర్మపార్లమెంట్ కార్యాలయకార్యదర్శి చేజర్లమనోహరాచారి జిల్లాకార్యదర్శి అమ్మగుంటయశ్వంత్ రెడ్డి జిల్లామీడియా కోఆరినేటర్ చింతాచెంగయ్య 3వ,డివిజన్ అధ్యక్షులు నందగోపాల్,, తెలుగుయువత రాజేష్ ,,,పార్లమెంట్ వాణిజ్యవిభాగంఉపాధ్యక్షులు సురేష్ రాయల్ మురళి,తదితరులుపాల్గొన్నారు

# నియోజకవర్గ మహిళలతో ఆత్మీయ సమావేశం...

**మహిళలకు అండగా మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి.**

**30 సంవత్సరాల చరిత్రను తిరగరాయటంలో మహిళల పాత్ర కీలకం...**

**తెలుగుదేశం పార్టీని ఆపద కాలంలో అక్కున చేర్చి ఆదరించింది మహిళలే...**

**మహిళా కార్యకర్తలతో మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి**





చంద్రగిరి సెప్టెంబర్ 22 మనం న్యూస్: ఆంధ్రభోజుడుగా పేరుగాంచిన శ్రీకృష్ణదేవరాయలు నడయాడిన చంద్రగిరి ప్రాంతంలో మహిళల శక్తికి తిరుగులేదని స్థానిక శాసనసభ్యులు పులివర్తి నాని సతీమణి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి అన్నారు. చంద్రగిరి పట్టణంలోని ఎం ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో ఆదివారం చంద్రగిరి నియోజకవర్గ మహిళలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పులివర్తి సుధా రెడ్డికి మహిళలు అపూర్వ స్వాగతం పలికారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఆత్మీయ సమావేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఊయలలు ఊపే మహిళల చేతులు అవసరమైతే కత్తి పట్టి కూడా కథనరంగంలో శత్రువులను తరిమికొట్టగలరని నిరూపించిన ఝాన్సీ లక్ష్మీబాయి వారసులం మనం అని అన్నారు. చంద్రగిరిలో 30 సంవత్సరాల చరిత్రను తిరగరాయటంలో మహిళలు కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. గత పాలకుల దోపిడీని దౌర్జన్యాలను మహిళలు ఎండగట్టడంలో ఎంతో ప్రముఖంగా వ్యవహరించారన్నారు. పెద్దాయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని గత ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసిన సమయంలో చంద్రగిరి మహిళలు నిర్వహించిన మహిళా కవాతు తాడేపల్లి పాలస్ ను కంపింప జేసిందని తెలిపారు. ఆపదలో పడ్డ ప్రజాస్వామ్యాన్ని, కష్ట కాలంలో తెలుగుదేశం పార్టీనీ అక్కున చేర్చుకుని ఆదుకున్నది మహిళలే అని కీర్తించారు. అందుకే ఎన్డీఏ కూటమిలోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకుడు నారా లోకేష్ మహిళలకు ప్రత్యేక స్థానం కల్పించడానికి నిర్విరామంగా కృషి చేస్తున్నట్లు తెలియజేశారు. ఎన్నికలకు ముందు చంద్రగిరి నియోజకవర్గంలో తాను చేపట్టిన ఎన్నో కార్యక్రమాలకు మహిళలు అపూర్వ ఆదరణ చూపారని, అడుగడుగున ఆప్యాయతను పంచి, వెన్ను తట్టి ప్రోత్సహించారని కొనియాడారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో తల్లికి వందనం, మహిళలకు ఆర్థిక స్వాలంబన కల్పించడానికి ప్రతి నెల 1500 రూపాయలు ఆర్థిక సహాయం అందించటం. ఉచితంగా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇవ్వటం,డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు పది లక్షల వరకు ఇవ్వటానికి ప్రకటించటం మహిళల అభివృద్ధికి సంక్షేమానికి పెద్దపీట వేయడానికేనని చెప్పారు. గత ప్రభుత్వ పాలనలో ఎంతో మంది మహిళలు మానప్రాణాలను పోగొట్టుకున్నారని, ఊనికే లేని దిశా చట్టాన్ని ఉన్నట్లు

గత పాలకులు వూక దంపుడు ప్రసంగాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేటి కూటమి ప్రభుత్వం మహిళలకు అన్ని విధాల అండదండలు అందించడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎక్కడ మహిళలకు అన్యాయం జరిగిన మనమంతా ముందుండి కాపాడుకుందామని సుధా రెడ్డి గారు పిలుపునిచ్చారు. నేటి ప్రభుత్వం మహిళల పక్షపాతని చెప్పవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గంలోని పలువురు మహిళలు పాల్గొన్నారు.

# మన ప్రభుత్వంలో మీకు మేలు చేస్తా..!: ఎమ్మెల్యే పులివర్తి నాని

**పల్లె ప్రగతిని సాధిద్దాం - కన్వీనర్ బెల్లంకొండ మురళి**

**జనరంజకంగా ప్రజా పాలన -క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే శివకుమార్**

**ఎమ్మెల్యేగా పులివర్తి నాని ఉండడం మన అదృష్టం - మహిళా అధ్యక్షురాలు చిట్టెమ్మ**





చిన్నగొట్టిగల్లు సెప్టెంబర్ 22 మనం న్యూస్:మన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ప్రజలందరికీ మేలు చేస్తానని ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు. ఆదివారం ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యనా నెల్లుట్లవారిపల్లి లో జరిగిన ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు సూపర్ సిక్స్ పథకాల అమలుకోసం అహర్నిశలుగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సామాజిక భద్రత పింఛన్లు పెంపు మెగా డీయస్సీ అమలు, ల్యాండ్ సీలింగ్ యాక్ట్ రద్దు, తో పాటు దీపావళి పండగ కానుకగా మహిళలకు ఉచిత గ్యాస్, ఆర్టీసీ ఉచిత ప్రయాణానికి శ్రీకారం చుడుతున్నట్లు ఆయన తెలిపారు. పారిశు ధ్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు అని తెలిపారు. సిసి రోడ్లు డ్రైనేజీ కాలువల మ్యాన్ హోల్ ల నిర్మాణానికి రెండు కోట్ల రూపాయలకు పైగా వెచ్చించినట్లు ఆయన తెలిపారు. ప్రజలు నాపై చూపిన ఆదరాభిమానాలు మరువలేనని, మీ కష్టసుఖాలలో అండగా ఉంటూ, మీకు తోడుగా నిలుస్తానన్నారు. టిడిపి మండల కన్వీనర్ బెల్లంకొండ మురళి మాట్లాడుతూ ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవతో మారుమూల పల్లె ప్రాంతాలలో కూడా అభివృద్ధిని సాధిద్దామన్నారు. క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే శివకుమార్ మాట్లాడుతూ వంద రోజులు పాలనలో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా సంక్షేమ పథకాలతో ప్రజలకు చేరువ అవుతున్న చంద్రబాబు నాయుడు పాలన జనరంజకంగా ఉందన్నారు.

మండల మహిళా అధ్యక్షురాలు చిట్టెమ్మ మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వంలో పులివర్తి నాని ఎమ్మెల్యేగా ఉండడం మన అందరి అదృష్టం అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే పులివర్తి నాని తానే స్వయంగా వచ్చి ప్రజలకు అందించడం అయనకున్న సేవా సుగుణానికి గొప్ప నిదర్శనం అన్నారు. పులివర్తినాని ఒక్కరికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం గర్భిణీ లకు పసుపు కుంకుమ లతో పౌష్టికహారం అందించారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జనార్దన్ రాజు, ఎంపీడీఓ సోమశేఖర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సునీత దాము, ఎంపీటీసీ విజయశేఖర్ గౌడ్,కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం

**రహదారి భద్రత -జీవితానికి రక్ష**

**వాహనచోదకులారా!! జర జాగ్రత్త!!! అతివేగం.. అర్ధయువు.**



వేగం కన్నా..ప్రాణం మిన్న. వేగ పరిమితుల పట్ల జాగ్రత్త వహించి, క్షేమంగా గమ్యాన్ని చేరాలి. పరధ్యానంలో వాహనాలు నడుం రాదు.. సీటు బెల్టులు ధరించాలి.మొబైల్ ఫోన్ వాడుతూ వాహనం నడపరాదు.ఆయువు తీస్తున్న అజాగ్రత్త!! మద్యం సేవించి వాహనం నడపకూడదు.రహదారి భద్రత సూత్రాలు, ట్రాఫిక్ నియమాలపై ప్రజలు అవగాహన కలిగి, గౌరవించి క్రమశిక్షణతో పాటించాలి.జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్., గారి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహమూర్తి గారు చర్యలు చేపట్టారు.తిరుపతి...శ్రీకాళహస్తి...ఇటీవలి కాలంలో రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్న విషయం తెలిసిందే. ప్రమాదాల నివారణకు పోలీసులు, ప్రభుత్వాలు ఎన్నో రకాల భద్రతా చర్యలను చేపడుతూ, అమలు చేస్తున్నప్పటికీ.. ప్రయోజనం కలగడం లేదు ప్రయాణంలో కొంతమంది నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. నిబంధనలు పట్టించుకోకుండా.. కనీస బాధ్యత వహించకుండా వాహనాలు నడుపుతున్న వాహన చోదకులకు వారు బాధ్యతలను గుర్తు చేస్తూ శ్రీకాళహస్తి పోలీసులు జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.శ్రీకాళహస్తి ప్రజలను రహదారి భద్రతా నియమాలపై చైతన్యవంతులను చేయాలనే ముఖ్య ఉద్దేశంతో ఈరోజు జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు ఐపిఎస్., గారి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహమూర్తి గారు శ్రీకాళహస్తి టౌన్, పెండ్లి మండపం జంక్షన్ వద్ద పట్టణానికి చెందిన Young Employees Social Services (YESS) వారి సహకారంతో రోడ్డు భద్రత నియమాలు గురించి మరియు వాటిని పాటించకపోతే జరిగే అనర్థాల గురించి పోస్టర్లు మరియు బ్యానర్ లను విడుదల చేసి ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అందులో భాగంగానే ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి హెల్మెట్లు, రేడియం జాకెట్స్, బాటెన్సు, కంటి అద్దాలు మరియు రెయిన్ కోట్ లను అందించారు. ఈ కార్యక్రమంలో సిఐలు గోపి శ్రీకాళహస్తి వన్ టౌన్, వెంకటేశ్వర్లు శ్రీకాళహస్తి టూ టౌన్, తిమ్మయ్య బి ఎన్ కండ్రిగ, ఎస్సైలు, శ్రీకాళహస్తి ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఊరికి వెళుతున్నారా? తస్మాత్ జాగ్రత్త!

**పోలీస్ నిఘా కెమెరా పెట్టించుకోవడం మరిచిపోకండి.**

**పోలీస్ శాఖ వారు ఉచితంగా ఎర్పాటు చెసే %హానమీ% కెమరాలను మరిచిపోకండి..**

**మీరు నిచ్చితంగా ఊరికి వెళ్ళిరండి పోలిస్ %హానమీ% కెమెరాలు మీ ఇంటిని డేగ కన్నుతో కాపలా కాస్తుంది.**

**ఆ ఏముందీ లే అనే అలసత్వం వహిస్తే మరోమాట లెకుండా అయ్యో అనే పరిస్తితి వస్తుంది గృతించండి.. పోలీస్ సేవలను వినియోగించుకోండి.**

**పట్టణ ప్రజలకు తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు ఐపిఎస్., గారి విజ్ఞప్తి.**




తిరుపతి పట్టణ పరిధిలో నివాసముంటున్నవారు కుటుంబ అవసరాల నిమిత్తము లేదా విహార యాత్రల కొరకో లేదా ఇంత అవసరముల కొరకు ఇంటిలో ఎవరు లేకుండా తాళములు వేసి బయటకు వెళ్ళినపుడు ఇంటిలో దొంగలు పడి విలువైన వస్తువులను దోచుకుని వెళ్లె పరిస్థితి జరుగుతూ ఉంటుంది..

ఇలాంటివి జరుగకుండా నిలువరించేందుకు పోలీస్ వారు ఇల్లు విడిచి ఊరికి వెళుతున్న వారి ఇళ్లను గుర్తించి వారి ఇంటిపై పోలీస్ %హానమీ% కెమరా/నిఘా/గస్తీ ఏర్పాటు చేస్తున్నారు.

అలాగే పోలీసువారు మీ భద్రత మా బాధ్యత అనే నినాదంతో సరికొత్తగా సాంకేతిక పరిజ్ఞానంతో %హానమీ% (లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం) పేరుతో ఒక అప్లికేషన్ డిజైన్ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొనిరావడము జరిగినది.

ఇల్లు విడిచి ఊరికి వెళ్తున్నవారు తమ దగ్గరలో గల పోలీస్ స్టేషన్ లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ వారికీ సమాచారం ఇస్తే వారి ఇంటినందు పోలీస్ వారు %హానమీ% కెమెరాను ఏర్పాటు చేస్తారు. అనుకోని దొంగతనం లాంటి ఘటనలు జరిగితే ఈ కెమెరా లోని టెక్నాలజీ ద్వారా పోలీస్ కంట్రోల్ రూమ్ కి సెన్సార్ ద్వారా మెసేజ్ అందుతుంది...వారు అప్రమత్తమై దగ్గరలో వున్న పోలీస్ సిబ్బందికి తెలియజేసి ఇంటిలోనికి అనుమతిలేకుండా ప్రవేశించిన వారిని అదుపులోనికి తీసుకొని మీ ఇంటిలో ఎలాంటి దొంగతనము జరుగకుండా చూస్తామని జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు ఐపిఎస్., గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఫలితంగా ఇళ్లలో దొంగతములు జరగకుండా విలువైన సొత్తు పోకుండా నివారించుటకు అవకాసం ఉంటుంది.. ఈ కేమరాలను తిరుపతి పోలీస్ వారు ఉచితంగా ఎర్పాటు చేసి సేవలు అందిస్తున్నారు మీ ఇంటికి రక్షణతో పాటు మీ ప్రయాణం సుఖాంతం అవుతుంది కావున ఇంటిని వదిలి వెళ్ళే వారు కచ్చితంగా %హానమీ% కెమెరాలను విరివిగా వినియోగించుకోవలసిందిగా పట్టణ ప్రజలకు తిరుపతి జిల్లా పోలీస్ వారి విజ్ఞప్తి చేశారు..

# శ్రీ వకుళా మాతా శ్రీవారి లడ్డు అపవిత్రం చేసిన వారిని శిక్షించమ్మా..

**బిజెపి నాయకులు టెంకాయలు కొట్టి వేడుకోలు**



తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలంలోని పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారి ప్రక్కన పేరూరు వద్దగల శ్రీ వకుళా మాత ఆలయం వద్ద శ్రీవారి లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యికి పాల్పడిన పాత్రధారులను కఠినంగా శిక్షించాలంటూ రాష్ట్ర బిజెపి కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు,నవీన్ కుమార్ రెడ్డి,పురుషోత్తం నాయుడు,విష్ణువర్ధన్ రెడ్డి, నరేష్ కుమార్ నాయుడు, ప్రేమ్,చిన్నా,రమేష్,ప్రసన్న,మహేష్ లతో పాటు స్థానిక బిజెపి నాయకులు భక్తులతో కలిసి ఆదివారం టెంకాయలు కొట్టారు. శ్రీవారి లడ్డుని అపవిత్రం చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని అమ్మ వారిని వేడుకున్నారు! ఈ సందర్భంగా రమేష్ నాయుడు నవీన్ కుమార్ రెడ్డి పురుషోత్తం నాయుడులు మాట్లాడుతూ...

తిరుమల శ్రీవారికి తల్లిగా కొండపైన ఆలయంలో వున్న శ్రీ వకుళా మాత ప్రతినిత్యం "అన్న ప్రసాదాల పోటు" సంరక్షకురాలుగా శ్రీ వెంకటేశ్వర స్వామికి తయారు చేసే నైవేద్యాలను అన్నప్రసాదాలను నిరంతరం పర్యవేక్షిస్తుందని చరిత్ర చెబుతుంది అలాంటి అమ్మవారి కళ్ళు కప్పి అపవిత్రమైన నెయ్యి ను వినియోగించి స్వామివారికి నైవేద్యంగా శ్రీవారి భక్తులకు ప్రసాదంగా అందించిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని వేడుకొన్నారు.. వైకాపా పాలనలో కమిషన్లకు కక్కుర్తి పడి కోట్లాదిమంది భక్తుల మనోభావాలను ఆలయ పవిత్రతను భ్రష్టు పట్టించిన దుర్మార్గులను వదిలే ప్రసక్తే లేదని కేంద్ర ప్రభుత్వం సైతం తిరుమలలో జరిగిన అపవిత్రంపై అందుకు బాధ్యులైన వారిపై త్వరలో కఠిన చర్యలు తీసుకోబోతుందని హెచ్చరించారు దేశ ప్రధాని సైతం తిరుమలలో జరిగిన అపవిత్రతపై ఆవేదన వ్యక్తం చేశారని దోషులను శిక్షించేందుకు త్వరలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వబోతున్నదన్నారు తిరుమల లడ్డుకు వినియోగించే నెయ్యి లోనే కమిషన్లకు కక్కుర్తి పడ్డ వైకాపా పాలనలోని దుర్మార్గపు అవినీతి అధికారులు,పాలకమండలి చైర్మన్ లు శ్రీ వెంకటేశ్వర స్వామికి శ్రీకృష్ణ దేవరాయల కాలంనాటి నుంచి నేటి వరకు ఎంతో మంది దాతలు రాజులు మహంతులు ఇచ్చిన కానుకలు వజ్ర వైడూర్యాలతో పాటు కోట్లాది రూపాయల బ్యాంకు డిపాజిట్లను కూడా మాయం చేశారా అన్న అనుమానాలు భక్తులలో కలుగుతున్నాయన్నారు!

**తిరుమల శ్రీవారికి వెలకట్టలేని నగలు**

బ్యాంకులోని వేలకోట్ల డిపాజిట్లపై దుర్మార్గులు కన్నేశారా,స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకున్నారా అనే పలు అనుమానాలు కోట్లాదిమంది భక్తులకు కలుగుతున్నాయని వెంటనే ( సి ఎ జి) సెంట్రల్ ఆడిట్ జనరల్ ద్వారా సమగ్రమైన దర్యాప్తుకు ఆదేశించేలా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు!

**వకుళా మాతా మన్నించు తల్లీ**

తిరుమల పవిత్రతను అపవిత్రం చేసిన దుర్మార్గులను శిక్షించాలి తిరుమల ఆలయ పవిత్రతను కాపాడాలి అంటూ నినాదాలు చేసి పాపపరిహారార్థం టెంకాయలు కొట్టి అమ్మవారిని వేడుకున్నారు

# పాండూరు గ్రామ రెవిన్యూలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం

**హెచ్చరిక బోర్డ్ లను సైతం లెక్కచెయ్యని భూకబ్జాదారులు**

**నిద్రావస్థలో రెవిన్యూ అధికారులు**

**భూకబ్జాదారులపై చర్యలు చేపట్టడంలో మీనమేషాలు**

**రెవిన్యూ శాఖ నిర్లక్ష్యంపై తీవ్రస్థాయిలో మండిపడుతున్న గ్రామస్తులు**



వరదయ్యపాలెం, సెప్టెంబర్ 22, మనం న్యూస్, ప్రభుత్వ భూములలో ప్రవేశిస్తే కఠిన చర్యలు చేపడతామంటూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన రెవిన్యూ అధికారులు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన భూములు యధేచ్ఛగా అన్యాక్రాంతం అవుతున్నా చర్యలు చేపట్టకపోవడం పట్ల గ్రామస్తులు తీవ్రస్థాయిలో మండిపడుతున్న ఘటన తిరుపతి జిల్లా వరదయ్యపాళెం మండలం పాండూరు రెవిన్యూలో నెలకొనిఉంది. గ్రామస్తుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పాండూరు రెవిన్యూ లోని సర్వే నెం.915లో 4.26 ఎకరాల కు హద్దులు ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమిగా నిర్ధారిస్తూ రెవిన్యూ అధికారులు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. గతంలో ఈ భూముల్లో 1.70 ఎకరాలకు సంబంధించి నకలీ పట్టాలను కూడా అధికారులు రద్దు చేయడం జరిగింది. అయితే ప్రస్తుతం ఈ భూముల్లో అక్రమంగా ప్రవేశిస్తున్న కబ్జాదారులు, రెవిన్యూ అధికారులకు తాయితాలు సమర్పించుకుని నకిలీ పట్టాలను పొందాలని ప్రయత్నిస్తున్నట్టు సమాచారం. ఇక్కడ ఉన్నటువంటి ప్రభుత్వ ప్రజా సామాజిక సేవలను అందించే సచివాలయం కు దారిలేకపోకుండా కబ్జాదారులు వ్యవహరించిన సంఘటనలు సమస్యగా మారినా, అప్పటి తహసిల్దారు చట్టబద్ధంగా వ్యవహరించి, విచారించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం జరిగింది.అయితే రెవిన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులను లెక్కచేయకుండా గ్రామానికి చెందిన పలువురు ఆ భూములలో ప్రవేశించి కబ్జాలకు పాల్పడుతున్నారు.ఇలా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నా, దాంతో గ్రామంలో గతంలోని సమస్యలు పునరావృతమయ్యే విధంగా పరిస్థితులు ఏర్పడుతున్నా మండల రెవిన్యూలో ఏమాత్రం చలనం లేకపోగా, మండల రెవిన్యూ వ్యవస్థ పూర్తిగా నిద్రావస్థలోకి జారుకున్నట్లు తెలుస్తుంది.ప్రభుత్వ భూములను అక్రమంగా అన్యాక్రాంతం అవుతున్నా, చర్యలు చేపట్టడంలో రెవిన్యూ అధికారులు చూపుతున్న నిర్లక్ష్య వైఖరి పలు అనుమానాలకు తావిస్తోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కలెక్టర్ ను ఆశ్రయిస్తాం మండల రెవిన్యూ అధికారుల తీరుపై ఫిర్యాదుకు సిద్ధం వరదయ్యపాళెం మండలంలో ప్రభుత్వ భూములను మండల రెవిన్యూ అధికారుల ప్రోద్భలంతోనే అన్యాక్రాంతం అవుతున్నట్లు పాండూరు గ్రామవాసులు ఆరోపిస్తున్నారు.ఇక్కడ హెచ్చరిక బోర్డ్ ఏర్పాటు చేసి ఆరునెలలు అయినా గడవక ముందే ,ఏళ్ళీ అదే భూముల్లో ధైర్యంగా కబ్జాలకు పాల్పడుతున్నారంటే , అధికారుల అండదండలు ఎంత వరకు ఉన్నాయో ఆలోచించాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు అంటున్నారు. జిల్లా కలెక్టర్ ను ఆశ్రయించి, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, మండల రెవిన్యూ అధికారుల నిర్లక్ష్య ధోరణిపై ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు.

# కుప్పం లయన్స్ క్లబ్ తరఫున నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం



కుప్పం సెప్టెంబర్ 22 మనం న్యూస్ రాష్ట్రంలో అనుకొని విపత్తుతో విజయవాడ మొత్తం అతలాకుతలం అవడం మన కళ్ళారా చూస్తూనే ఉన్నాం. అనుకోకుండా పడిన వర్షాలకు విజయవాడ మొత్తం వర్షపు నీటితో మునిగిపోయి అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు .వారికి సహాయ అందించడానికి ప్రభుత్వం అని రకాల సహాయ సహకారాలు అందజేస్తున్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారం రోజులు అక్కడే ఉండి పరిస్థితులు గమనిస్తూ ప్రజలకు అండగా నిలిచారు. అదేవిధంగా ఆయన ప్రభుత్వం తరుపునే కాకుండా సేవా సంస్థలు కూడా ముందుకు వచ్చి వారి సహాయ సహకారాలు అందించాలని పిలుపుని ఇవ్వగా అనేక సేవా సంస్థలు ముందుకు వచ్చి వారి సహాయాన్ని అందిస్తున్నారు.అందులో భాగంగా కుప్పం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విజయవాడ లోని లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ స్మైలస్ వారు కుప్పం లయన్స్ క్లబ్ వారు అందించిన వంద నిత్యావసర వస్తువులను అక్కడి ప్రజలకు అందించడం జరుగుతుంది అని లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి లక్ష రూపాయలను బి.సి.యన్. విద్యా సంస్థల అధినేత బి.సి. నాగరాజు.మరియు వైస్ చైర్మన్ డా.సునీల్ రాజ్, సి.ఈ. ఓ.ఎస్.సాగర్ రాజ్ అందించినట్లు మహేష్ తెలిపారు.బి.సి.నాగరాజు మాట్లాడుతూ వరదల కారణంగా రోడ్డు పాలైన అనే కుటుంబాలకు తమ వంతుగా ఈ సహాయ సహకారాలు అందించడం మా సహాయాన్ని అక్కడే ప్రజలకు అందిస్తున్న విజయవాడ లయన్స్ క్లబ్ వారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇకపై కూడా ఎటువంటి సహాయం కావాలన్నా తమ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందించడానికి ముందుంటామని ఆయన తెలిపారు.

# కుక్కల దాడిలో 15పొట్టేళ్ల మృతి.. భోరుమంటున్న పాడి రైతులు.. 2లక్షల నష్టం



వరదయ్యపాలెం, సెప్టెంబర్ 22, మనం న్యూస్, వరదయ్యపాలెం మండలం సీఎల్ ఎన్ పల్లిలో కుక్కలు దాడి చేసిన ఘటనలో 15 పొట్టళ్ళు మృతి చెందాయి. సీఎల్ఎన్ పల్లి చావాలి ఎస్సీ కాలనీకి చెందిన వెంపల్ల రామకృష్ణయ్య, వెంపల్ల లక్ష్మయ్య వెంపల్ల వేమయ్య అనే పాడి రైతులు పొట్టేళ్ల పెంపకం ద్వారా జీవనం సాగిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు శనివారం గ్రామ సమీపంలో అరిక సేలు వద్ద క్వారీల సమీపంలో మేత మేస్తుండగా కుక్కలు దాడి చేశాయి. ఈ దాడిలో 15పొట్టేళ్ళు మృతి చెందగా మరో ఏడు గాయపడ్డాయి. సాయంత్రం బాధిత పాడి రైతులు అక్కడకు వెళ్లి చూడగా మృతి చెందిన పొట్టేళ్ళు చూసి లబోదిబో మన్నారు సుమారు 2లక్షల మేర ఆస్తి నష్టం జరిగినట్లు బాదితులు ఆవేదన వ్యక్తంచేశారు.

# శంఖంపల్లి సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని మహిళ మృతి



పాకాల, సెప్టెంబర్ 22,మనం న్యూస్:తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం శంఖంపల్లి ఆంజనేయస్వామి గుడి సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన ఆదివారం ఉదయం నాలుగు గంటల ప్రాంతంలో చోటుచేసుకుంది.విషయం తెలుసుకున్న పాకాల పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు.మృతి చెందిన మహిళ సరళ(43)వైఫ్ ఆఫ్ జయపాల్ తాటిమానుపల్లి గ్రామం,గుడియాతం మండలం,వేలూరు జిల్లా,తమిళనాడుకు చెందినవారుగా గుర్తించారు.వీరు గత 23 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం పాదచారులుగా తిరుమల ఏడుకొండల స్వామి దర్శనం చేసుకునేవారని మృతురాలి భర్త జయపాల్ పేర్కొన్నారు.శంఖంపల్లి వద్ద వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుందని అన్నారు.మృతురాలి భర్త పాకాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.పాకాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రామసముద్రం పరిపాలన అధికారి

**రమణ గుండె పోటుతో మృతి**



రామసముద్రం, సెప్టెంబర్ 22 మనం న్యూస్ : రామసముద్రం మండల ఎంపిడిఓ కార్యాలయంలో మండలపరిషత్ పరిపాలన అధికారిగా విధులు నిర్వహిస్తున్నా బి. రమణ ఉదయం గుండె పోటుతో మృతి చెందారు. ఉదయం వాకింగ్ వెల్లి వచ్చి ఆయన ఇంటిలోనే కుప్పకూలిపోయరాణి, వెంటనే కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించే లోపే మృతిచెందారు.ఇతని భార్య కుమారుడు కరోనా బారిన పడి మృతిచెందారు.ఆయన మృతి పట్ల ప్రభుత్వ ఉద్యోగులు, స్నేహితులు బంధువులు సంతాపం తెలిపారు.

# విద్యుత్ శాఖకు కృతజ్ఞతలు తెలిపిన గుండ్ల కట్టమంచి గ్రామస్తులు.



బంగారంపాళ్యం సెప్టెంబర్ 22. మనం న్యూస్ చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం గుండ్ల కట్టమంచి గ్రామస్తులు విద్యుత్ శాఖకు ఆదివారం కృతజ్ఞతలు తెలియజేశారు. తమ గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల గత నాలుగు రోజుల క్రితం ఇద్దరు చనిపోవడం జరిగిందని, తిరిగి శనివారం సాయంత్రం గ్రామంలో విద్యుత్ షాక్ సర్క్యూట్ ప్రవేశించడంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. ఈ విషయంలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వహించడంతో శనివారం గుండ్లకట్టమంచి గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి రాత్రి 7:30 నుంచి 9:00 వరకు ధర్నా నిర్వహించారు. విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ వల్ల ఐదు మంది స్పృహ కోల్పోవడంతో భయాందోళనకు గురైన గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించక తప్పలేదు. తమకు ఈ విషయంలో రాజకీయ నాయకులు కూడా ఎవరు సహకరించకపోవడంతో విద్యుత్ శాఖను నిలదీయాల్సి వచ్చిందని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ చిత్తూరు ఏడి కొండయ్య తమ సిబ్బందితో ఆదివారం ట్రాన్స్ఫర్ ను మార్చి వేరే ప్రదేశంలో ఉంచి గ్రామస్తులకు ఇకపై కరెంటు షార్ట్ సర్క్యూట్ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. చనిపోయిన ఇద్దరికీ తమ శాఖ నుండి సహాయ సహకారాలు అందిస్తామని ఏడి కొండయ్య తెలిపారు.దీనిపై గ్రామస్తులు విద్యుత్ శాఖకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మా ఇంటి స్థలాన్ని కాపాడండి మహాప్రభు.

**బండదొడ్డిలో మహిళలు ఆవేదన.**



బంగారుపాలెం సెప్టెంబర్ 22 మనం న్యూస్. పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలంలోని బండ్ల దొడ్డి గ్రామపంచాయతీ పరిధిలో నివాసమున్న జాజిన్ భాష .భార్య.ఎస్. షేక్ ఖాన్.పై నివాసమందు కాపు ఉన్నది. గత 30 సంవత్సరాల గా బండ్ల దొడ్డిలో తల్లి ఇంటిలోనే కాపురం ఉన్నది. బండ్ల దొడ్డి గ్రామస్తులు మైనార్టీలు ఉండకూడదు. మా గ్రామంలో అని ముస్లిం గ్రామంలో ఉంటే మాకు చెడ్డ అని రోజు మహిళలు ఇబ్బంది పడుతున్నారు. మా తాత ముత తాతల నుండి బండదొడ్డి కాపురము మున్నాం. ఈ విషయంపై స్థానిక తహసిల్దార్ కు. ఫిర్యాదు కూడా ఇచ్చాం. గ్రామంలో కొంతమంది మమ్మల్ని ఇబ్బంది పడుతున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. బండ్ల దొడ్డి గ్రామంలో ముస్లింలు నేను చేసేవారు ఎవరు లేకపోవడంతో పోలీసులను ఆచరించాలి. పోలీసులైన తగిన న్యాయం చేయాలని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పటాసులను స్వాధీనం చేసుకున్న పోలీసులు



కుప్పం సెప్టెంబర్ 22 మనం: కుప్పం మండలం సంబంధించి ఆవులనత్తం గేటు గ్రామ పరిధిలో అక్రమంగా నిలువ ఉంచిన పటాసులను కుప్పం పోలీసులు స్వాధీనం చేసుకున్నట్టు సీఐ జి టి నాయుడు తెలిపారు. ఆవులనత్తం గేటు గ్రామ పరిధిలో మునస్వామి అను వ్యక్తి తన ఇంటిలో టపాకాయలను ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిలువ ఉంచారని, గుర్తించిన పోలీసులు వాటిని స్వాధీనం చేసుకుందామన్నారు. వాటి విలువ సుమారు 70 వేల రూపాయలు ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. దీపావళి పండుగ దగ్గర పడుతున్న వేళ వ్యాపార నిమిత్తం ముందుగానే టపాకాయలను తీసుకువచ్చి ఇంటిలో నిలువ చేసుకున్నట్టు పోలీసులు అనుమానిస్తున్నారు.

## కాకాణిని అభినందించిన కొండ్రెడ్డి



నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మాజీమంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ని ఆదివారం నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. నెల్లూరు నగరంలోని డైకాస్ రోడ్ లోని మాజీ మంత్రి కాకాని నివాసంలో విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన కాకాని గోవర్ధన్ రెడ్డికి పుష్పగుచ్చం అందించి దుశాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ బీసీ సెల్ కార్యదర్శి సిహెచ్ హరిబాబు యాదవ్, మాజీ ఏఎంసీ చైర్మన్లు పేర్నాటి కోటేశ్వర్ రెడ్డి, ఎంబేటి ఏసు నాయుడు, ఏపీ స్టేట్ ఎంఎస్ఎమ్ఈ మాజీ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, వైసీపీ మైనారిటీ నాయకులు షేక్ మొయినుద్దీన్ తదితరులు ఉన్నారు.

## కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగించాలి

**మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం**




కందుకూరు (మనం న్యూస్): కామ్రేడ్ సీతారాం ఏచూరి సంతాప సభ కందుకూరు లోని యుటిఎఫ్ ఆఫీసు నందు సిఐటియు జిల్లా కార్యదర్శి యస్ కె.సల్మా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం,ప్రజా సంఘాల జిల్లా నాయకులు ఎం.మోహన్ రావులు సీతారాం ఏచూరి చిత్రపటానికి పుష్పగుచ్చం ఉంచి నివాళులర్పించారు. వి. బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ లౌకికవాది,పోరాటయోధుడు సీతారాం ఏచూరి మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. విద్యార్థి దశ నుంచే ప్రజా సమస్యల పట్ల అవగాహన మరియు కమ్యూనిస్టు పార్టీలో అంకితభావంతో క్రిందిస్థాయి నుంచి జాతీయ కార్యదర్శిగా ఎదగడంబీవామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తులను ఏకం చేయటంలో ఆయన కీలక పాత్ర వహించారని కొనియాడారు. ఉత్తమ పార్లమెంటేరియన్ గా రాజ్యసభలో ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హోదా మరియు ప్రజా సమస్యలపై గొంతుకు వినిపించారని ఆయన ఆశయాలను కొనసాగించడమే మనము ఆయనకిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. యం.మోహన్ రావు మాట్లాడుతూ ఏచూరి లేకపోవడం వామపక్ష పోరాటాలకు తీరని లోటు అని ఆయన గొప్ప రాజనీతిజ్ఞుడని, ప్రజల ప్రయోజనాలను కాపాడడానికి తాపత్రయపడేవాడని, బహుముఖ ప్రజ్ఞశాలిని కోల్పోవడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. ఈ సంతాప సభలో వివిధ ప్రజాసంఘాల నాయకులు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## ముస్లింల ఐక్యతే ఐక్యవేదిక ఉద్దేశ్యం

**జిల్లా అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ జాన్**

**నియోజకవర్గంలో అందరిని కలుపుకొని ముస్లింల సమస్యపై పని చేస్తా**

**కందుకూరు నియోజకవర్గ అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా.**



కందుకూరు (మనం న్యూస్): ముస్లిం ఐక్యవేదిక నియోజకవర్గ స్థాయి సమావేశం ఈరోజు స్థానిక మసీద్-ఎ- అస్మా లో నియోజకవర్గ అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల హక్కులను కాపాడుకోవడం కోసం ముస్లింల ఐక్యవేదిక పనిచేస్తుందని నాకు నియోజకవర్గ స్థాయిలో బాధ్యత ఇచ్చి ప్రోత్సహించిన ముస్లిం పెద్దలకు జిల్లా కమిటీ అధ్యక్షులు సయ్యద్ అహ్మద్ జాన్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నియోజకవర్గంలో ప్రతి ముస్లింను కలుపుకొని వారికోసం పనిచేస్తానని తెలియజేస్తున్నానని అన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు సయ్యద్ అహ్మద్ జాన్ మాట్లాడుతూ ముస్లింల ప్రజలందరి మధ్య ఐక్యత తీసుకురావడానికి ముస్లిం ఐక్యవేదిక తీవ్రంగా కృషి చేస్తుందని, ముస్లింల సామాజిక,రాజకీయ,ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడం కోసం ముస్లింలందరినీ ఏకతాటిపై నడిపించడానికి ముస్లిం ఐక్యవేదిక పనిచేస్తుందని దీనిలో ప్రతి ఒక్కరు చేరి సంస్థను బలోపేతం చేయడానికి కృషి చేయాలని తెలిపారు. కందుకూరు నియోజకవర్గానికి యువకుడు, సామాజిక స్పృహ ఉన్న షేక్ మహబూబ్ బాషా ను అధ్యక్షులుగా నియమిస్తున్నామని ముస్లిం ఐక్యవేదిక అధికార ప్రతినిధి సయ్యద్ ఖలీల్ అన్నారు. అందరూ సహకరించి ముస్లిం ఐక్య వేదికను బలోపేతం చేయడానికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, పట్టణంలోని అన్ని మసీద్ మోజాన్లు, ఖాజీ యాసీన్,నసీర్ మౌళి, హ్యాపీ భాష, ఫజిల్, రహీం భాయి, ఏజాస్,ముస్తఫా, ఫిరోజ్, సలీమ్, హబీబుల్లా, అసదుల్లా, హబీల్, జహంగీర్ మలాంగ్, మస్తాన్, నజీర్ బాయ్, ఉస్మాన్, ఫయాజ్, బేగ్, నయూముల్లా, రహంతుల్లా, జహీద్, జిలాని, బాబు, ఐఎఫ్సి ఫౌండేషన్, ఎండిఓ ఫౌండేషన్ అధ్యక్షులు సభ్యులు తదితరులు అందరూ పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు సయ్యద్ అహ్మద్ జాన్ ను, అధికార ప్రతినిధి సయ్యద్ ఖలీల్ లను దుశాలువాలతో ఘనంగా సత్కరించారు.

## అందకారంగా పొట్టే పాలెం రోడ్డు

నెల్లూరు,మనం న్యూస్ : నెల్లూరు రూరల్ పరిధిలో ని పొట్టే పాలెం రోడ్డు అందకారంగా ఉంది. ఈ మార్గంలో కొద్దిపాటి వర్షం వచ్చిన రోడ్డు దుర్భరంగా ఉంటుంది. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్ లో వర్షాకాలంలో కారు చీకటిగా మారిపోతుంది. ఇక్కడ కొద్దిపాటి వర్షం కురిసిన రోడ్లన్నీ దుర్భరంగా ఉంటాయి. అక్కడ అక్కడ రోడ్లలో నీళ్లు నిలిచిపోయి వాహనదారులు తీవ్ర అవస్థలు పడతారు. కనీసం చూద్దామన్న విద్యుత్ దీపం కనిపించకపోవడం విశేషం. పొట్టే పాలెం రోడ్డు, నరసింహకొండ, జొన్నవాడికి వెళ్లే ఈ మార్గంలో నిత్యం వాహనాల రద్దీగా ఉంటాయి. అదేవిధంగా రోడ్లపై పశువులు కూడా సంచరిస్తుంటాయి. వీటివల్ల వాహనదారులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారు. గతంలో నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న పొట్టే పాలెం ప్రాంతాన్ని ప్రస్తుతం పంచాయతీ గానే ఉంచడం జరిగింది. ఈ మార్గంలో రోడ్డు అధ్వానంగా ఉంది. రోడ్డు కు ఇరువైపులా ఎటువంటి లైటింగ్ లేకపోవడం గమనార్హం. కనీసం ఈ ప్రాంతంపై ఏ రాజకీయ నాయకుడు దృష్టి పెట్టకపోవడంతో గత కొన్ని నెలల నుంచి ఈ ప్రాంతం అభివృద్ధి కామడ దూరం ఉంది. ఇకనైనా అధికారులు ప్రజాప్రతినిధులు ఈ ప్రాంతం పై ప్రత్యేక దృష్టి పెట్టి ఈ ప్రాంతంలో లైటింగ్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

## తమ పనులపై పలువురు టిడిపి నేతలను కలవడం తప్పా..?

(మొదటి పేజీ తరువాయి)

నాణ్యమైన మద్యం తక్కువ ధరలకు ఇవ్వటం జరగబోతుందని, పెన్షన్ 4000 చేసి ఒక్కరోజులోనే పంపిణీ పూర్తి చేస్తున్నామని తెలియజేశారు. ఈ వంద రోజుల్లో బ్రహ్మాండమైన పరిపాలన అందించమన్నారు. భవిష్యత్తులో కూడా రాష్ట్రాన్ని చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్తామని తెలిపారు. నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ తమకు దైవంతో సమానమని వారి ఆజ్ఞలు శిరసా వహిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర మాట్లాడుతూ పార్టీ స్థాపించి నప్పటి నుండి తెలుగుదేశం పార్టీ లోనే కొనసాగుతూ క్రమశిక్షణ గల కార్యకర్తగా ఈ స్థాయికి చేరుకున్నానని, కొంతమంది వాస్తవాలు ఇప్పటికైనా తెలుసుకోవాలని హితబోధ చేశారు.

ఇటీవల కాలంలో తాము మంగళగిరి లోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో తమ పనులపై మంత్రివర్యులు నారా లోకేష్ ని, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసులుని, కిలారి రాజేష్ ని మరియు మరి కొంతమంది నేతలను కలవడం తప్పా అని ప్రశ్నించారు. ఏది ఏమైనా తాను చివరి వరకు తెలుగుదేశం పార్టీకే తన జీవితాన్ని అంకితం చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# కృషి విజ్ఞాన కేంద్ర మార్గానికి భూమి పూజ





శాంతిపురం మండలం సెప్టెంబర్ 22 మనం న్యూస్: శాంతీపురం మండలం కర్లగట్ట పంచాయతీ తంబిగానిపల్లి రెవిన్యూ సర్వే నెంబరు 66 శత్తగుట్టలో కేంద్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ సౌజన్యంతో కృషి విజ్ఞాన కేంద్రం నిర్మించనున్నారు అందుకుగాను ఆదివారం కృషి విజ్ఞాన కేంద్రానికి రాకపోకల కొరకు రహదారి పనులను భూమి పూజ చేసి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు రైతులకు వ్యవసాయ అనుబంధ రంగాల్లో పరిజ్ఞానాన్ని అందించి పంట ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని పంట ఉత్పత్తి సామర్థ్యాని పెంపొందించడమే కాకుండా జిల్లాలోని రైతుల సాంఘిక, ఆర్థిక అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నాయని తెలిపారు. రైతులకు నూతన వంగడాలను పండించి అందించడమే కాకుండా క్షేత్ర పరిశీలనలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం, పత్రిక మాధ్యమాల ద్వారా సలహాలు, సూచనలు అందించడం ద్వారా రైతులకు సేవ చేస్తున్నారన్నారు. నూతన వ్యవసాయ పద్ధతులను రైతులకు నేర్పుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎస్ మణిరత్నం, గౌనివారి శ్రీనివాసులు, డాక్టర్ వెంకటేష్, సతేంద్ర శేఖర్,గోపీనాథ్, విశ్వనాథ నాయుడు, పివి నాగరాజు, ఆర్ఎస్ మనీ, చంద్రశేఖర్, విజయరామి రెడ్డి,ఉదయ్ కుమార్, ఉయ్యాల జయరాం రెడ్డి,రుద్రప్ప, గిరిధర్, ఏఎంసి నాగరాజు,రమేష్, ఆంజనేయ రెడ్డి మరియు పలువురు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# ఇది మన అందరి మంచి ప్రభుత్వం: చల్లా బాబు







**దేశస్థాయిలో ప్రశంసలందుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

చౌడేపల్లి సెప్టెంబర్ 22 మనం న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం వందరోజుల పాలనలో ప్రజలు మెచ్చిన ప్రభుత్వమని పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి అన్నారు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల పరిపాలన భవన సముదాయంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ గడచిన మూడు నెలల క్రితం ప్రజలందరూ ఆలోచన చేసి పరిపాలన దక్షత గల నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేశారన్నారు కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు వంద రోజుల్లోనే కుటుంబ ప్రభుత్వం ప్రజా ఆదరణ పొందిందన్నారు దేశంలోనే ఎక్కడా లేని విధంగా విజయవాడకు వరదలు వచ్చాయని విపత్కర పరిస్థితుల్లో 75 ఏళ్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొమ్మిది రోజుల్లోనూ విజయవాడలో ఉండి వరదను సైతం లెక్కచేయకుండా నీళ్లలో తిరుగుతూ అందరి బాధలను తీర్చారని గుర్తు చేశారు రాష్ట్రంలో అరాచకాలు అభివృద్ధి కుంటుపడుతున్న సమయంలో ప్రజలందరూ సరైన నాయకుడు నారా చంద్రబాబు నాయుడును ఎన్నుకోవడం శుభ పరిణామం అన్నారు దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయనించేం దుకు అహర్నిశలు శ్రమిస్తున్నారని ఆమేరకు పథకాలు ప్రవేశపెడు తున్నారని ఆయన అన్నారు రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో కేవలం రూ 5లకే అన్న క్యాంటీన్లు ద్వారా పేదవాడి కడుపు నిం౦ ుతున్న సత్యాన్ని అందరూ గ్రహించారన్నారు విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి రూ 500 కోట్లు విరాళాలు అందయంటే ఆయనపై అందరికీ ఉన్న నమ్మకం ఎలాంటిదో అర్థమవుతుందన్నారు అవ్వ తాతలకు రూ 3వేల నుంచి రూ 4వేలకు పెంచి ప్రతి నెల మొదటి తారీకు నే అందించే ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు దక్కుతుం దన్నారు రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ కూటమి ప్రభు త్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా నెరవే రుస్తున్నారన్నారు రాగల సంవత్సరంలోపు అన్ని పథకాలు అమలు చేసి ప్రజారంజక పాలన అందిస్తామని ఆయన ఈ ంగా అన్నారు అనంతరం హౌటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి యువ నేత మాదిరాజు ప్రదీప్ రాజు తెలుగుదేశం పార్టీ నాయకులు సుదర్శన్ రాజు లక్ష్మీపతి రాజు శ్రీధర్ రాజు గిరిరాజు ఆవుల రామచంద్రయ్య పవన్ కుమార్ పంజాని పల్లి బాబు నాయుడు జంపాల శ్రీని వాసులు నాయుడు విజయ భాస్కర్ రెడ్డి ఆదినా రాయణ పరమేష్ గిరి తహసిల్దార్ హనుమంతు నాయక్ ఎంపీడీవో కృష్ణవేణి ఐకెపి ఎపిఎం నర్శోత్తమ రెడ్డి మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఐకెపి మహిళలు పాల్గొన్నారు

# మహతి లో ఘనంగా సిటీ ఛాంబర్ ఉగాది పురస్కారాలు





తిరుపతి సిటీ ఛాంబర్ ఆధ్వర్యంలో 1170 వ కార్యక్రమం" ఉగాది పురస్కార కార్యక్రమం" స్థానిక మహతి ఆడిటోరియంలో ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య ఆతిథులుగా తిరుపతి శాసనసభ్యులు శ్రీ. ఆరని శ్రీనివాసలు, ఎమ్.ఎల్.సి. డా. సిఫాయి సుబ్రహ్మణ్యం,దేవస్థానం మాజీ పాలక మండలి సభ్యులు శ్రీ పోకల అశోక్ కుమార్, ఎమ్.ఎల్.సి. డా. సిఫాయి సుబ్రహ్మణ్యం, తిరుపతి మాజీ శాసనసభ సభ్యులు శ్రీ ఏ. మోహన్ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ సంఘసేవకులు, వైద్యులు, నాటక రంగ ప్రముఖులు, క్రీడాకారులు, పారిశ్రామికవేత్తలు అయిన శ్రీ. డి. రామకృష్ణ, శ్రీ.కె.బి. రాంగోపాల్, శ్రీ కొత్తపల్లి మునిరత్నంలకు జీవిత సాఫల్య పురస్కారం, శ్రీ.డా.ఏ.బాల సుబ్రమణ్యం, శ్రీ. %ూా.ా.=.చీ% సాయిబాబు, డా.రామకృష్ణ మూర్తి, డా.బీ.మమత, డాక్టర్ ఎం. ఉమా ముద్దుబాల, శ్రీమతి %వా%. ప్రియాంక, శ్రీమతి %ఎ%. పద్మావతి, శ్రీ %ఖ%. ఖాదర్ వల్లి లకు ఉగాది పురస్కారం, శ్రీ.%ూ%. జనార్ధన్, కుమారి మారియా తనీమ్, కుమారి మాధురి కావ్యశ్రీలకు ప్రత్యేక గౌరవ పురస్కారం అందచేయడం జరిగినది.

ఈ సందర్భంగా తిరుపతి స్థానిక శాసనసభ్యులు శ్రీ. ఆరణీ శ్రీనివాసులు గారు మాట్లాడుతూ మాట్లాడుతూ కోవిడ్ లాక్డౌన్ కాలంలో వలస కార్మికులకు మరియు ఆనాథ పశువులకు సిటీ ఛాంబర్ అండగా నిలబడి చేసిన కార్యక్రమాలు స్వచ్ఛంద సంస్థలకు ఆదర్శమని, సంస్థను ఏర్పాటుచేసిన నాటి నుండి నేటివరకు సుమారు 1170 కార్యక్రమాలు నిర్వహించిన సిటీ ఛాంబర్ వ్యవస్థాపకులు ఆయుబుఖాన్ మరియు షణ్ముగం యాదవ్ లను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని, ఢిల్లీ నుండి గల్లీ దాకా వివిధ రంగాలలో విశిష్ట సేవలు చేసిన వారిని గుర్తించి ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా గత 25 సంవత్సరాలుగా ఉగాది పురస్కారాలు అందిస్తున్న తిరుపతి సిటీ ఛాంబర్ సేవా కార్యక్రమాలలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్తానం పొందాలని కోరుకుంటానని, సన్మాన గ్రహీతలందరిని అభినందిస్తున్నానని, సిటీ ఛాంబర్ కు సంపూర్ణ సహకారం అందిస్థానని తెలిపారు.

ఎమ్.ఎల్.సి. డా. సిఫాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గత 27 సంవత్సరాలుగా సిటీ ఛాంబర్ వారి ప్రతి కార్యక్రమంలో పాల్గొనానని, సిటీ ఛాంబర్ ఆధ్వర్యంలో నేడు 1170వ కార్యక్రమానికి ఒక ఎమ్.ఎల్.సి. హోదాలో ముఖ్యఅతిథిగా పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని, ఒక వైద్యునిగా సుమారు 200 పైగా వైద్య శిబిరాలను సిటీ ఛాంబర్ ఆధ్వర్యంలో నిర్వహించానని, సిటీ ఛాంబర్ ఉగాది పురస్కారానికి జాతీయ స్థాయిలో ఒక గుర్తింపు ఉన్నదని, వారి భవిష్యత్ కార్యక్రమాలలో కూడా ఒక సభ్యునిగా పాల్గొంటానని తెలియచేశారు. దేవస్థానం మాజీ పాలక మండలి సభ్యులు పాలక మండలి సభ్యులు పోకల అశోక్ కుమార్ గారు మాట్లాడుతూ తిరుపతి సిటీ ఛాంబర్ వారు జాతీయ స్థాయిలోని మహామహులను గుర్తించి వారిని తిరుపతికి రప్పించి వారికి ఉగాది పురస్కారం అందించినందుకు తిరుపతివాసిగా సిటీ ఛాంబర్ వారికి రుణపడి ఉన్నానని అన్నారు. తిరుపతి మాజీ శాసన సభ్యులు శ్రీ.%ూా%. మోహన్ గారు మాట్లాడుతూ ఉగాది పురస్కార గ్రహీతలను తిరుపతి సిటీ ఛాంబర్ వారు ఎంచుకున్న విధానం నభూతో న భవిస్యత్ అనే విధంగా ఉన్నదని, ఇటువంటి సన్మాన గ్రహీతలు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తారని తెలియచేశారు. అనంతరం సిటీ ఛాంబర్ అధ్యక్ష కార్యదర్శులు ఆయుబుఖాన్, షణ్ముగం యాదవ్, కార్యక్రమ చైర్మన్ కె.ఎస్.వాసు అవార్డు గ్రహీతలను సభకు పరిచయం చేసి వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి సిటీ ఛాంబర్ ఉపాధ్యక్షులు ప్రో. స్టాన్లీ జయకుమార్, డా.కరుణానిధి, శ్రీమతి స్వరాజ్య లక్ష్మీ, వేణు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మంచి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**



కందుకూరు (మనం న్యూస్): పట్టణం పోతురాజు మిట్ట ప్రాంతంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు.రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తోందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ఇది మంచి ప్రభుత్వం 3వ రోజు కార్యక్రమం కందుకూరు పట్టణంలో పోతురాజు మిట్ట ప్రాంతంలో జరిగింది. ముందుగా వార్డు నాయకులు ఎమ్మెల్యే ని ఘన స్వాగతం పలికారు. పోతురాజు స్వామి గుడి వద్ద జరిగిన పూజా కార్యక్రమములో పాల్గొన్నారు.

పట్టణ పరిధిలోని పోతురాజు మిట్ట ప్రాంతంలో ఇంటింటికి ప్రభుత్వం 100 రోజుల్లో అమలు చేసిన సంక్షేమ పథకాల కరపత్రాలు, స్టిక్కర్లను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 రోజుల ఎన్డీఏ పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలు ఒక్కోటిగా అమలుపరుస్తూ అవ్వ తాతల పెన్షన్ 4000, వికలాంగుల పెన్షన్ 6000, లక్షలాదిమంది పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు, యువత భవిష్యత్తుకు మెగా డీఎస్సీ , ప్రజల ఆస్తుల భద్రతకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, వరద బాధితులను ఆదుకోవడం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగుతోందన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను త్వరలోనే అమలు చేస్తామని, అక్టోబర్ నెలలో నూతన పెన్షన్లకు శ్రీకారం చుడుతున్నామని, దీపావళి పండుగ నుంచి ఉచితంగా మహిళలకు మూడు సిలిండర్లు పథకం అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.గతంలో పట్టణంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాలను తిరిగి స్వాధీన పరుచుకొని పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ చేయుటకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఇల్లు లేని పేదవారికి పట్టణంలో 2 సెంట్లు స్థలాన్ని, సొంత స్థలం ఉండి ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం సుమారు 4.00 లక్షల రూపాయలు అందిస్తుందని ఎమ్మెల్యే గారు తెలిపారు. ముఖ్యంగా ఈ ప్రాంత ప్రజలు ఇబ్బంది పడుతున్న డంపింగ్ యార్డ్ సమస్యను 6 నెలలో ఈ ప్రాంతం నుంచి ప్రజలకు ఇబ్బంది లేని ప్రాంతానికి తరలిస్తానని హామీ ఇచ్చారు.

సభానంతరం ప్రజల నుంచి శాసనసభ్యులు వారు నేరుగా అర్జీలు స్వీకరించి వాటిని త్వరగతిన పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ కమిషనర్ కె.అనూష, తహసిల్దార్ ఇక్బాల్, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, ఉన్నం వీరాస్వామి వార్డు నాయకులు మంగపాటి శ్రీనివాసరావు, వడ్డెళ్ళ రవిచంద్ర, బెజవాడ వెంకటేశ్వర్లు, షేక్ సలాం కోటపూరి శ్రీనివాసులు, నాయకులు చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు, ముచ్చు శ్రీను, షేక్ రఫీ, జనసేన, బిజెపి పార్టీ నాయకులు, వివిధ కమిటీల అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం

(మొదటి పేజీ తరువాయి)

వాహనాలు నడుపుతున్న వాహన చోదకులకు వారు బాధ్యతలను గుర్తు చేస్తూ శ్రీకాళహస్తి పోలీసులు జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శ్రీకాళహస్తి ప్రజలను రహదారి భద్రతా నియమాలపై చైతన్యవంతులను చేయాలనే ముఖ్య ఉద్దేశంతో ఈరోజు జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు ఐపిఎస్., గారి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహమూర్తి గారు శ్రీకాళహస్తి టౌన్, పెండ్లి మండపం జంక్షన్ వద్ద పట్టణానికి చెందిన Young Employees Social Services (YESS) వారి సహకారంతో రోడ్డు భద్రత నియమాలు గురించి మరియు వాటిని పాటించకపోతే జరిగే అనర్థాల గురించి పోస్టర్లు మరియు బ్యానర్ లను విడుదల చేసి ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగానే ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి హెల్మెట్లు, రేడియం జాకెట్స్, బాటెన్సు, కంటి అద్దాలు మరియు రెయిన్ కోట్ లను అందించారు. ఈ కార్యక్రమంలో సిఐలు గోపి శ్రీకాళహస్తి వన్ టౌన్, వెంకటేశ్వర్లు శ్రీకాళహస్తి టూ టౌన్, తిమ్మయ్య బి ఎన్ కండ్రిగ, ఎస్సైలు, శ్రీకాళహస్తి ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వలసబాట పట్టిన బుచ్చి నగర పంచాయతీ కౌన్సిలర్లు

**పసుపు కండువాలు కప్పి టీడీపీలోకి సాదరంగా ఆహ్వానించిన రాష్ట్ర మంత్రి డాక్టర్ నారాయణ**

**వేమిరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకున్న బుచ్చి చైర్‌పర్సన్‌తో సహా 7 మంది కౌన్సిలర్లు**

**రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని స్పష్టం చేసిన మంత్రి నారాయణ**



నెల్లూరు,మనం న్యూస్ (కార్పోరేషన్): ఆంధ్ర రాష్ట్ర సీఎం నారా చంద్రబాబు నాయుడి 100 రోజుల సుపరిపాలనను చూసి ఆకర్షితులైన పలువురు వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలోకి విరివిగా వస్తుండడం శుభపరిణామమని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ తెలియజేశారు. నెల్లూరులోని వీపీఆర్ నివాసంలో బుచ్చి నగర పంచాయితీకి చెందిన ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజతో సహా ఏడుగురు వైసిపి కౌన్సిలర్లు వేమిరెడ్డి దంపతుల సమక్షంలో టిడిపిలో చేరారు. వైసిపి వీడి టిడిపిలోకి చేరిన కత్తి నాగరాజు, పఠాన్ నస్రీన్, రాచూరి సత్యం, ప్రసాద్, రహమత్, శ్రీదేవిలకు మంత్రి నారాయణ కండువాల కప్పి పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల నిధులు దారి మళ్లించడంతో అభివృద్ధి జరగలేదన్నారు. గత ప్రభుత్వ చేతకానితనం కారణంగా స్థానిక సంస్థలకు కేంద్రం నుంచి వచ్చే నిధులు రాబట్టుకోలేక పోయిందని తెలిపారు. ప్రజాసేవ చేయాలన్న తపనతో రాజకీయాలలోనికి వచ్చి తమకు ఓట్లేసి గెలిపించిన ప్రజలకు ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో స్థానిక ప్రజా ప్రతినిధులు టిడిపి లోనికి వస్తున్నారన్నారు. నిధుల లేమితో అభివృద్ధికి నోచుకోని బుచ్చి నగర పంచాయతీకి తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి వచ్చాక 1 కోటి 42 లక్షలు నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. కూటమిప్రభుత్వ పాలనలో బుచ్చిరెడ్డిపాలెం పట్టణాన్ని అభివృద్ధి చేస్తామని కొత్తగా టిడిపి లోనికి చేరిన కౌన్సిలర్లు పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అనంతరం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ బుచ్చిరెడ్డిపాలెం పట్టణ అభివృద్దే లక్ష్యంగా... వైసిపి వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్, కౌన్సిలర్లను అభినందించారు. అపార్థాలు అపోహలకు తావివ్వకుండా పాత కొత్త టిడిపి నాయకులు సమన్వయంతో కలిసి పని చేయాలని కోరారు. ఇన్నాళ్ళు నిధుల లేమితో అభివృద్ధికి నోచుకోని బుచ్చి పట్టణం మంత్రి నారాయణ సహకారంతో రానున్న ఐదేళ్లలో ప్రగతి పథంలో దూసుకెళ్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజాహిత కార్యక్రమాలతో జనరంజక పాలన చేస్తున్న చంద్రబాబు కి అండగా నిలవాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి టిడిపి నాయకులకు , కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

తదనంతరం బుచ్చిరెడ్డి పాళెం మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మాట్లాడుతూ బుచ్చి పట్టణ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నాయకత్వంలో టిడిపి క్రమశిక్షణ గల కార్యకర్తలుగా పని చేస్తామన్నారు. పార్టీలోని సీనియర్ల సలహాలు సూచనలు తీసుకుంటూ బుచ్చి పట్టణ అభివృద్ధి కోసం పాటు పడతామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ తో పాటు బుచ్చిరెడ్డి పాళెం పట్టణానికి చెందిన పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం పరితపించే వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు

**సంక్షోభంలోనూ ప్రజలకు సంక్షేమ పథకాలు**

**త్వరలో అమృత్ పథకం పనులు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభం**

**కావలి ప్రజలకు ఎల్లప్పుడూ సేవకుడిగా ఉంటాను**

**ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య**





కావలి, మనం న్యూస్: ప్రజల కోసం నిరంతరం పరితపించే వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. కావలి పట్టణంలోని 38వ వార్డులో ఆదివారం మూడవ రోజు "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వంలో జరిగిన 100 రోజుల పాలన వివరిస్తూ ఎమ్మెల్యే కరపత్రాలు పంపిణీ చేశారు. వార్డుకు విచ్చేసిన ఎమ్మెల్యే కు స్థానిక నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదేళ్లు రాజకీయ అక్కసు ప్రదర్శించి రాక్షసానందం పొందిన నిరంకుశత్వం బద్దలై ప్రజల ఆకాంక్షల నుంచి ఉదయించిన కూటమి ప్రభుత్వానికి వంద రోజులు పూర్తయిందన్నారు. ప్రజల ఆకాంక్షలకు పట్టం కడుతూ, అభివృద్దే కంకణంగా ఇచ్చిన హామీలను ఒక్కోటిగా నిజం చేస్తూ, వైసీపీ అరాచకత్వంతో కుంటుపడ్డ నియోజకవర్గానికి మళ్లీ జవసత్వాలు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం రూపురేఖలను మార్చే దిశగా ఈ వందరోజుల్లో వడివడిగా ఎన్నో అడుగులు వేసుకుంటూ కదులుతుందన్నారు. సంక్షోభంలోనూ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వం కే దక్కుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్రం ముందుకు సాగుతోందన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ఐదు ఫైళ్లపై సంతకాలు చేయడం జరిగిందన్నారు. ఏరోజుకొస్తాయో తెలియని ఉద్యోగుల, పెన్షన్‌దారుల జీతాలు ఠంచనుగా ఒకటినే జమ చేస్తున్నామన్నారు. అరకొర పింఛన్ స్థానంలో పెంచిన పెన్షన్ నేరుగా లబ్ధిదారుల ఇంటికే అందజేత కార్యక్రమం, అన్న క్యాంటీన్లకు అయిదేళ్ల గ్రహణం వీడి పేదోడి ఆకలి తీర్చుతూ కళకళలాడుతున్నాయన్నారు. అవ్వ తాతల పెన్షన్ 4000, వికలాంగుల పెన్షన్ 6000 చేయడం జరిగిందన్నారు. మెగా డీఎస్సీ విడుదల చేయడం జరిగిందన్నారు. ప్రజల ఆస్తులను బక్షించే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం జరిగిందన్నారు. విజయవాడ వరద బాధితులకు తక్షణ సహాయం అందించడం జరిగిందన్నారు. ఖాళీ ఖజానా నుంచి మళ్లీ ఆర్థిక పరిపుష్టి దిశగా పంచాయతీలు పయనిస్తున్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో సూపర్‌సిక్స్ పథకాలు ప్రకటించిందన్నారు. అందులో ఒక్కో హామీని వడివడిగా అమలు చేస్తోందన్నారు. ఇప్పటికే పింఛన్ల పెంపు అమలు చేసిందన్నారు. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలెండర్ అందివ్వబోతోందన్నారు. కావలి పట్టణంలో అమృత్ పథకం పైలాన్ కూల్చిన చోటనే ఐ లవ్ కావలి ఐకాన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అమృత్ పథకం పనులను త్వరలో పూర్తిచేసి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసి కొత్తగా 7500 ఇళ్లకు తాగునీరు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. 2008 నుండి పెండింగ్ లో ఉన్న వైకుంటపురం ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులను త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. కావలి రైల్వేస్టేషన్లో లిఫ్ట్ సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అనపగుంట మురుగునీరు వైకుంతపురం బావుల్లోకి ఇంకకుండా డ్రైనేజీ వ్యవస్థ ద్వారా బయటకు పంపే ఏర్పాటు చేస్తామని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. కావలి నియోజకవర్గ చరిత్రలో రికార్డు మెజారిటీ అందించి కావలి ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉన్నానని ఎలాంటి సమస్య వచ్చినా ఎప్పుడైనా తెలపవచ్చని, పరిష్కరిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, డిఈ సాయిరాం, టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, పోతుగంటి అలేఖ్య, కండ్లగుంట మధుబాబు నాయుడు, బెజవాడ రవీంద్ర, జనసేన కావలి పట్టణ అధ్యక్షుడు పొబ్బా సాయి విఠల్, సమ్మను వెంకట సుబ్బయ్య, బిజెపి కావలి పట్టణ అధ్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందం, స్థానిక వార్డు నాయకులు, సచివాలయం సిబ్బంది, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే

కావలి, మనం న్యూస్: :ట్రంక్ రోడ్డు పై వ్యాపారులు కలిగిస్తున్న ట్రాఫిక్ అంతరాయన్ని నివారించడానికి కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి చర్యలు చేపట్టారు. రోడ్డు పక్కన, షాపుల ఎదుట వాహనాలను పార్క్ చేసుకునే విధంగా స్థలం కేటాయిస్తూ పోల్స్ ను నాటే కార్యక్రమం ఆదివారం చేపట్టారు. పోల్ లోపల ఎలాంటి వ్యాపారాలు నిర్వహించకుండా, పోల్ అవతల మాత్రమే వ్యాపారాలు చేసుకునే విధంగా వారికి స్థలం కేటాయిస్తూ మున్సిపల్, పోలీస్ అధికారుల సమన్వయంతో పనులను చేపట్టనున్నారు. బిపిఎస్ సెంటర్ లో జరుగుతున్న ఈ పనుల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి టెంకాయ కొట్టి పనులను ప్రారంభించారు. త్వరితగతిన పూర్తి చేసి ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించాలని కోరారు..





# విద్యార్థులకు ఉత్సాహంగా సాగిన క్రీడా పోటీలు





కావలి, మనం న్యూస్: సెప్టెంబరు 22:: కావలి విశ్వోదయ జవహర్ భారతి విద్యాసంస్థలు, డాక్టర్ రామ్ సెంటర్ ఆధ్వర్యంలో మూడవ రోజు ఆదివారం విద్యార్థులకు క్రీడా పోటీలు ఉత్సాహంగా సాగాయి. జవహర్ భారతి విద్యా సంస్థల అధినేత డాక్టర్ దొడ్ల రామచంద్రా రెడ్డ పేరున జరిగిన పోటీలలో భాగంగా స్విమ్మింగ్ పోటీలలో వివిధ పాఠశాలల విద్యార్థులు తమ ప్రతిభను, నైపుణ్యాన్ని చాటారు. అలాగే వాలీబాల్ పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో విశ్వదాయ రెక్టర్ దొడ్ల వినయ్ కుమార్ రెడ్డి, డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్ రెడ్డి, డాక్టర్ ఆర్ మల్యాద్రి లు ముఖ్యులుగా పాల్గొన్నారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ క్రీడా ఈత పోటీలకు మణికంఠ, బ్రహ్మయ్య, శివ, టీవీ జగన్నాథం, ఎల్ ఎన్ శిరీష లు సహాయ సహకారాలు అందించారు. ఆయా పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. ఈత పోటీల్లో 8, 9, 10వ తరగతి బాలురకు 50 మీటర్ల ఈత పోటీలు జరిగాయి. అలాగే 5, 6 తరగతులకు సంబంధించిన విద్యార్థిని, విద్యార్థులకు 25 మీటర్ల ఈత పోటీలు చేపట్టారు. ఈ పోటీల్లో విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. అలాగే త్రో బాల్ బాలికల విభాగంలో కావలి విశ్వదయ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినీలు విన్నర్స్ గా కైవసం చేసుకున్నారు. కావలి జిల్లా పరిషత్ హై స్కూల్ బాలికలు రన్నర్స్ గా నిలిచారు. అలాగే వాలీబాల్ బాలుర విభాగంలో విశ్వోదయ బాయ్స్ హై స్కూల్ విద్యార్థులు విన్నర్స్ గా నిలిచారు. కావలి జిల్లా పరిషత్ హై స్కూల్ బాలురు రన్నర్స్ గా నిలిచారు. వీరికి బహుమతులు అందజేశారు.

# శ్రీ నారా లోకేష్ ఆరోగ్య రక్ష ద్వారా మెరుగైన వైద్యం

**ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**



నెల్లూరు, మనం న్యూస్: నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని దేవరపాలెం గ్రామంలో శ్రీ నారా లోకేష్ ఆరోగ్య రక్ష కార్యక్రమాన్ని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ నారా లోకేష్ ఆరోగ్య రక్ష కార్యక్రమం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో చేపట్టేందుకు ముఖ్య ఉద్దేశం అనేక మందికి అనేక రకాల జబ్బులు ప్రాథమిక దశలో గుర్తిస్తే ఆ వ్యాధులకు వ్యాధి నివారణ ఉంటుందని వైద్యం చేయించుకుంటే ఆ వ్యాధి నయం అవుతుందని కానీ అనేక మందికి ఆ జబ్బు ముదిరి, చివరి దశ వరకు తెలియక, చివరి దశలో వైద్యం అందక మరణించే పరిస్థితి అని ఈ పరిస్థితిని అధిగమించేందుకే ఈ కార్యక్రమం చేపట్టాం అని అన్నారు. శ్రీ నారా లోకేష్ ఆరోగ్య రక్ష కార్యక్రమం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వాడవాడలా నిర్వహించి, వ్యాధి నిర్ధారణ పరీక్షల కేంద్రం ఏర్పాటుచేసి, మెరుగైన వైద్యం అందిస్తాం అనిప్రాథమిక దశలో వ్యాధిని గుర్తించినట్లయితే ఆరోగ్యశ్రీ పరిధిలో ఉంటే వైద్యం చేయించడం, లేని పక్షాన డాక్టర్ల, స్నేహితుల, దాతల సహకారంతో వైద్యం చేయిస్తానని స్థానిక శాసనసభ్యునిగా మాట ఇస్తున్నా అనిరూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. శ్రీ నారా లోకేష్ ఆరోగ్య రక్ష కార్యక్రమంలో బి.పి., షుగర్ చెకప్ ల నుండి గుండె జబ్బుల, కాన్సర్ పరీక్షల వరకు అన్ని విధాల పరీక్షలు మీ ప్రాంతంలోనే నిర్వహించి, వ్యాధి నిర్ధారించి, అవసరమైన చికిత్స చేయిస్తాం అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు.

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ప్రారంభమైన శ్రీ నారా లోకేష్ ఆరోగ్య రక్ష కార్యక్రమం రాష్ట్రమంతటా స్వచ్ఛంద సేవా సంఘాలు, రాజకీయ నాయకత్వాలు, కులాలకు మతాలకు అతీతంగా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు వైద్య నిర్ధారణ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆశిస్తున్నా అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. శ్రీ నారా లోకేష్ ఆరోగ్య రక్ష కార్యక్రమానికి సహకరించిన మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యానికి, డాక్టర్లకు, సిబ్బందికి నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజల పక్షాన రూరల్ ఎమ్మెల్యే దన్యవాదాలు తెలిపారు.

శ్రీ నారా లోకేష్ ఆరోగ్య రక్ష కార్యక్రమ కన్వీనర్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డి అందరితో సమన్వయం చేసుకొని, అన్ని ఏర్పాట్లను చేసినందుకు, ఈ కార్యక్రమానికి కావలసిన మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేసిన శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానం మాజీ ఛైర్మెన్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, స్థానిక నాయకులకు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అభినందించారు తెలిపారు.



## ఎమ్మెల్యే కోటంరెడ్డి సమక్షం పలు వురు టిడిపి లో చేరిక

నెల్లూరు, మనం న్యూస్: నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి , టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో ఆదివారం 17వ డివిజన్ గుండ్లపాలెం వైసీపీ నాయకులు మేడగిరి రమేష్, ఇసనక రామసుబ్బారెడ్డి, మల్లిపెద్ది సుధాకర్, తాతా రఘు, నాసిన చందు, తుళ్లూరు శివ, సీనయ్య, రవి, లోకేష్, మల్లిపెద్ది శ్రీనివాసులు, తుళ్లూరు వినీత్, వెంకటేశ్వర్లు, ఈశ్వర్, మల్లి, వాసు లు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. నా దృష్టిలో కార్యకర్త బాగుంటే ఆ నాయకుడు బాగుంటాడు, ఆ పార్టీ బాగుంటుందని మనసా వాచా నమ్ముతాను అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. కష్టకాలంలో ఎవరైతే తెలుగుదేశం పార్టీకి పనిచేశారో వారి ఆకాంక్షలకు, గౌరవం తగ్గకుండా చూసుకుంటా అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పార్టీ కోసం కష్టం చేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా అనిరూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. నా మాట నమ్మి ఈ రోజు తెలుగుదేశం పార్టీలో చేరిన వైసీపీ నాయకుల, కార్యకర్తలను గౌరవంగా చూసుకునే బాధ్యత నాది అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. పై కార్యక్రమంలో టిడిపి నాయకులు పంత్రంగి అజయ్, ఉయ్యాల రవీంద్ర, గుంజి శ్రీనివాసులు, ఉప్పల వెంకటేశ్వర్లు, చెంచురామయ్య, సుబ్రహ్మణ్యం, మస్తాన్, బాబు, నరసింహ, చక్రి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చిరెడ్డి పాళెం మున్సిపల్ కార్యాలయ నిర్మాణ పనుల పునః ప్రారంభం



నెల్లూరు, మనం న్యూస్: గత ప్రభుత్వ హయాంలో ఆర్భాటంగా శంఖుస్థాపన చేశారు. నాలుగేళ్లుగా నిర్మాణానికి నోచుకోక శిలాఫలకానికే పరిమితమైన బుచ్చి మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణానికి నిధులు సాధించారు. టెంకాయ కొట్టి నిర్మాణ పనులు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదివారం ప్రారంభించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో నిధులు లేక అభివృద్ధికి నోచుకోని బుచ్చి పట్టణానికి మౌలిక సదుపాయాలు కల్పిస్తానన్నారు. ఇప్పటికే శంఖుస్థాపన చేసిన మున్సిపల్ కార్యాలయానికి మళ్ళీ శంఖుస్థాపన చేయడమేంటి అని వ్యాఖ్యానించే కొందరి నోళ్లు మూయించేలా నేను మున్సిపల్ కార్యాలయ భవన శంఖుస్థాపన చేసేందుకు రాలేదు. నిర్మాణ పనులను పునః ప్రారంభించడానికి వచ్చానన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చి పట్టణ మున్సిపల్ కమీషనర్ చంద్రశేఖర్ రెడ్డి, బుచ్చి రూరల్ మరియు అర్బన్ మండల టిడిపి అధ్యక్షులు ఎం వి శేషయ్య, బత్తుల హరికృష్ణ కౌన్సిలర్లు రామానాయుడు, కొండయ్య, తాళ్ళస్వామి, సునీల్,తాళ్ళ వైష్ణవి, ప్రత్యూషలతో పాటు స్థానిక టిడిపి నాయకులు బండ్ల కొండయ్య, వింజం మహేష్, బచ్చేభాయ్ తదితరులు పాల్గొన్నారు.ద

## పొడపాటి శివకుమార్ (చక్రి )భా జ పా లో చేరిక.



కందుకూరు (మనం న్యూస్ ) :జై భారత్ నేషనల్ పార్టీ తరపున ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసిన పొడపాటి చక్రి జై భారత్ నేషనల్ పార్టీకి రాజీనామా చేసి నేడు భాజపా పట్టణ శాఖలో నెల్లూరు జిల్లా ఇన్చార్జి వెంకయ్య నాయుడు సమక్షంలో చేరారు మరియు భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వం పొందడం జరిగినది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మన్నేపల్లి వరప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి చుండి మురళి ధర్, ఉపాధ్యక్షులు బుర్ర కోటేశ్వరరావు, మాల్యాద్రి నాయుడు, ఎస్టి మోర్చా ఉపాధ్యక్షుడు జగన్నాధం వైకుంఠం, కార్యదర్శి యద్దనపూడి శ్రీధర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శివ మహేశ్వర రావు, సీనియర్ నాయకులు మువ్వల భూషయ్య, గుంటి శ్రీను, మహిళ నాయకురాలు ఎన్ ఎన్ ఆర్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఇక నుంచి కార్యకర్త లకు అందుబాటులో ఉంటా

**మాజీ ఎమ్మెల్యే అనిల్**

**వైసిపి ని వీడిన విరితో పార్టీ కి ఎలాంటి నష్టం లేదు : ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి**



నెల్లూరు,మనం న్యూస్, (కార్పోరేషన్): నెల్లూరు ఎం సిఎస్ కల్యాణమండపం లో మాజీ మంత్రి అనీల్ కుమార్ , నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్ చార్జ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్ ల ఆధ్వర్యంలో నెల్లూరు నగర నియోజకవర్గ నాయకులు , కార్యకర్తల ఆత్మీయ సమావేశం ఆదివారం జరిగింది.

ఈ కార్యక్రమానికి పలువురు కార్పొరేటర్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడిన వారందరూ వారి వారి స్వార్థ ప్రయోజనాల కోసమే పార్టీని వీడి వెళ్లిపోయారని తెలిపారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో ఏనాడు రాజకీయ కక్షలకు పోలేదని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ తెలిపారు.ఈరోజు అధికార పార్టీ నేతలు తమ కార్యకర్తలని ఇబ్బంది పెట్టడం ఎంతవరకు సమంజసం ఉన్నారు.వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎవ్వరు వెళ్లిన.. పార్టీకి ఎలాంటి నష్టం లేదని.. పార్టీలో కొత్తవారికి అవకాశం కల్పిస్తామని అన్నారు.నగర నియోజకవర్గం ఇన్చార్జిగా జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి ని నియమించారని వారి ఆదేశాల మేరకు ప్రతి వైసీపీ కార్యకర్త పనిచేయాలని తెలిపారు. ఇకనుంచి తాను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్ గా బాధ్యతలు తీసుకోవడం సంతోషం గా ఉందన్నారు.వై సి పి ని వీడిన వారితో పార్టీ కి ఎలాంటి నష్టం లేదన్నారు. పార్టీ లో ద్వితీయ శ్రేణి నాయకులకు అవకాశం కల్పిస్తామని తెలిపారు.తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వచ్చి మూడు నెలలు గడుస్తున్నా.. ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికొదిలేసిందన్నారు.అధికార పార్టీ కి ఏడాది టైం ఇస్తున్నానని.. ఈ ఏడాది లోగా ప్రజలకు ఇచ్చిన హామీలను వారు అమలు చేయకపోతే.. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామన్నారు.నెల్లూరు నగర నియోజకవర్గంలో ఏ కార్యకర్తకు కష్టం వచ్చిన అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని తెలిపారు. అనంతరం మాజీ మంత్రి అనిల్ కుమార్ ని,నెల్లూరు నగర నియోజకవర్గం ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ని, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్ ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు గజమాలతో సన్మానించారు.